

శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి ప్రసన్నం

AKANDA BHOOMI    RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య    సంచలన దినపత్రిక



శ్రీ శ్రీ శ్రీ పొలతల అక్కదేవతలు

సంపుటి : 03  సంచిక : 112  ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య  పేజిలు : 08,  ఆదివారం 01-06-2025  సెల్ : 9440912389, 9490315559  వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## 2026 జూన్‌లోగా బంగ్లా ఎన్నికలు

బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ సంక్షోభం ఇప్పట్లో సద్దుమణిగేలా లేదు. దేశంలో ఎన్నికలు నిర్వహించాలని అన్నివైపుల నుంచి డిమాండ్లు, ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సలహాదారు ముహమ్మద్ యూనస్ కీలక ప్రకటన చేశారు.



ఢాకా: బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ సంక్షోభం ఇప్పట్లో సద్దుమణిగేలా లేదు. దేశంలో ఎన్నికలు నిర్వహించాలని అన్నివైపుల నుంచి డిమాండ్లు, ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సలహాదారు ముహమ్మద్ యూనస్ కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది డిసెంబర్ నుంచి 2026 జూన్ మధ్య ఎప్పుడైనా దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగవచ్చని ప్రకటించారు.జపాన్ పర్యటనలో ఉన్న ముహమ్మద్ యూనస్ మిగతా 2లో

## ఎలాన్ మస్క్ ఓ అద్భుతం..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌పై ప్రశంసలు కురిపించారు.

ఎలాన్ మస్క్ ఓ అద్భుతమంటూ కితాబిచ్చారు.



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌పై ప్రశంసలు కురిపించారు. ఎలాన్ మస్క్ ఓ అద్భుతమంటూ కితాబిచ్చారు. మస్క్ ఎల్లప్పుడూ తమతోనే ఉంటారని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో రేపు ఇద్దరం కలిసి మీడియా సమావేశంలో పాల్గొంటామని ట్రంప్ వెల్లడించారు.అమెరికా ప్రభుత్వంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియేన్సీ శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న ఎలాన్ మస్క్. మిగతా 2లో

## వెన్నుపోటు దినంగా జూన్ 4..
## పోస్టర్ ఆవిష్కరించిన వైఎస్సార్‌సీపీ నేతలు

ఏడాది పాలనలో ఓటు వేసిన ప్రజలకు వెన్నుపోటు

అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క హామీనీ పూర్తిగా అమలు చేయలేదు

సపూరిత వాగ్ధానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు

చంద్రబాబు మోసాలను ఎండగడుతూ జూన్ 4న 'వెన్నుపోటు దినం' పేరుతో నిరసనలు

నియోజకవర్గాల్లో ప్రజలతో కలిసి అధికారులకు వినతిపత్రాల సమర్పణ

ఈ నిరసనలతో చంద్రబాబు కళ్ళు తెరిపిస్తాం: సజ్జల



తాడేపల్లి: కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏడాది కాలంలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో జూన్ 4న పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన 'వెన్నుపోటు దినం' కార్యక్రమం పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత వాగ్ధానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏ ఒక్కరోజు కూడా ప్రజల గురించి ఆలోచన చేయని ఒక దుర్మార్గమైన పాలనను దేశంలోనే మొదటిసారిగా

పాకిస్థాన్ ఉగ్రవాదులను ఏరిపారేసిన 'ఆపరేషన్ సింధూర్' తరహాలో రాష్ట్రంలో 'ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్' చేపట్టి, ఆర్థిక ఉగ్రవాదులను రాజకీయాల నుంచి తరిమికొట్టాలని ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పిలుపునిచ్చారు.

ఉగ్రవాదులు దేశానికి ఎంత ప్రమాదకరమో, రాజకీయ ముసుగులో ఉన్న ఆర్థిక నేరగాళ్లు సమాజానికి అంతకంటే ఎక్కువ హానికరమని ఆయన అన్నారు.

గత ప్రభుత్వ హయాంలో ల్యాండ్, శాండ్, వైన్, మైన్ కుంభకోణాలతో రాష్ట్రాన్ని దోచుకున్నారని చంద్రబాబు ఆరోపించారు.

ప్రజలు నమ్మి ఓటేస్తే జె బ్రాండ్ల మద్యం, గంజాయి, డ్రగ్స్‌తో వారి ఆరోగ్యాలను నాశనం చేశారని విమర్శించారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేవుని గడప అయిన కడపలో జరిగిన తొలి మహానాడుకు అద్భుత స్పందన లభించిందని, ఇది సూపర్ హిట్ అయిందని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు.

గత ఏడాది మే 2న ప్రజాగళం సభలో "కడప రాజకీయం మారుతోంది" అన్న తన మాట అక్షరాలా నిజమైందని గుర్తుచేశారు.

సంపద సృష్టించడం తెలిసిన పార్టీ టీడీపీ అని, సంక్షేమ కార్యక్రమాలకు ఎన్టీఆర్ నాంది పలికారని చంద్రబాబు గుర్తుచేశారు.

## వీళ్లు అంతకంటే హానికరం...
# రాష్ట్రం నుంచి తరిమికొడదాం

ఆర్థిక ఉగ్రవాదులపై 'ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్' కు పిలుపు

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పునరుద్ఘాటన

టీడీపీ కార్యకర్తల త్యాగాలతోనే ప్రజాపాలన సాధ్యమైందని వ్యాఖ్య

ఆర్థిక ఉగ్రవాదులను రాజకీయాల నుంచి తరిమికొట్టాలి



పాకిస్థాన్ ఉగ్రవాదులను ఏరిపారేసిన 'ఆపరేషన్ సింధూర్' తరహాలో రాష్ట్రంలో 'ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్' చేపట్టి, ఆర్థిక ఉగ్రవాదులను రాజకీయాల నుంచి తరిమికొట్టాలని ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పిలుపునిచ్చారు. ఉగ్రవాదులు దేశానికి ఎంత ప్రమాదకరమో, రాజకీయ ముసుగులో ఉన్న ఆర్థిక నేరగాళ్లు సమాజానికి అంతకంటే ఎక్కువ హానికరమని ఆయన అన్నారు.ఆయన పార్టీ శ్రేణులను, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.గత ప్రభుత్వ హయాంలో

## చంద్రబాబు రాయలసీమ బిడ్డ కాదు.. సీమ ద్రోహి



- ఏపీలో చంద్రబాబు పాలన అగమ్యగోచరంగా సాగుతోందన్నారు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి.
- ఎన్నికల హామీలు అమలు చేయడంలో చంద్రబాబు సర్కార్ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.
- తాను చేయని పనులను చేసినట్లుగా చంద్రబాబు చెప్పుకోవడం హాస్యాస్పదం అంటూ మండిపడ్డారు.

అనంతపురం: ఏపీలో చంద్రబాబు పాలన అగమ్యగోచరంగా సాగుతోందన్నారు

## కేసీఆర్ అప్పులు చేసి చిప్ప అప్పగించారు



- బాన్సువాడ ఎమ్మెల్యే నివాసంలో బీర్కూర్ , నసురుల్లాబాద్ మండలలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అవగాహన సదస్సును నిర్వహించారు
- ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పట్టాలను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు

బాన్సువాడ ఎమ్మెల్యే నివాసంలో బీర్కూర్ , నసురుల్లాబాద్ మండలలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి మిగతా 2లో

## కడప ఇంకా జగన్ అడ్డా ఎలా అవుతుంది...
# ఇది చంద్రబాబు ఖిల్లా

చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన బీటెక్ రవి

చరిత్రలో తొలిసారి కడపలో టీడీపీ మహానాడు నిర్వహణ

పులివెందులకు తాగు, సాగునీరు ఇచ్చింది చంద్రబాబేనని స్పష్టీకరణ

జగన్ రెడ్డి, అవినాష్ రెడ్డి త్వరలో జైలుకు వెళ్లడం ఖాయమన్న బోస్యం



కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి ఇప్పటివరకు మహానాడు నిర్వహించలేదని, చరిత్రలో తొలిసారిగా ఇక్కడ

# ఆ ఆలోచన జనాల్లో మొదలైంది

లోకేష్‌కి ముందుంది ముసళ్ల పండగ..

వైఎస్సార్‌సీపీపై అక్కసుతోనే కడపలో మహానాడు నిర్వహించారని.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చారో చెప్పలేకపోయారంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శనాస్త్రాలు సంధించారు.

మూడు రోజుల మహానాడులో బూతులు, భజనలు తప్ప మరేమీ లేదని.. కడపలో మహానాడు పెట్టటం ద్వారా తమకు బలం ఉందని నిరూపించుకునే ప్రయత్నం చేశారని అంబటి అన్నారు.



తాడేపల్లి: వైఎస్సార్‌సీపీపై అక్కసుతోనే కడపలో మహానాడు నిర్వహించారని.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చారో చెప్పలేకపోయారంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శనాస్త్రాలు సంధించారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. మూడు రోజుల మహానాడులో బూతులు,

## కేటీఆర్ అసలు రంగు బయట పడింది




- తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ లోని రాజకీయ లుకలుకలు, కుటుంబ సంఘర్షణలు బయటికి వస్తున్నాయి.
- ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేడు సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

పార్టీకి, కుటుంబానికి దూరంచేసేందుకు ప్రయత్నాలు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఘాటు వ్యాఖ్యలు

నన్ను పార్టీ నుంచి బయటకు పంపితే ఎవరికి లాభం?

నా లేఖను ఎవరో కుట్రపూరితంగా లీక్ చేశారు

నేను మా నాన్నకు లేఖ రాస్తే మీకు నొప్పేంది?.. పెయిడ్ ఆర్టిస్టులతో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయిస్తున్నారు

నేను అసలే మంచిదాన్ని కాదు..నోరు విప్పితే తట్టుకోలేరు

కేసీఆర్‌కు నోటీసులపై పార్టీ కార్యాచరణ ఎందుకు చేపట్టడం లేదు?

అమెరికాలో పార్టీ రజతోత్సవాలు నిర్వహిస్తే ఏం లాభం?

పార్టీని బీజేపీలో విలీనం చేసేందుకు 101% ప్రయత్నాలు జరిగాయి

నేను జైల్లో ఉన్నప్పుడే ఈ ప్రతిపాదనను వ్యతిరేకించా..అప్పట్నుంచే ఇలా..

కేసీఆర్ బలమైన నాయకుడు.. ఆయనే మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు

కాంగ్రెస్ మునిగి పోయే పడవ. ఆ పార్టీలో నేనెందుకు చేరతా?. చేరితే ఏంటి లాభం?

నేను కాంగ్రెస్ పార్టీతో సంప్రదింపులు జరిపినట్లు జరుగుతున్న ప్రచారం శుద్ధ అబద్ధం.

## కాంగ్రెస్ మునిగే నావ
# నేనెందుకు చేరతా

ఆ పార్టీతో సంప్రదింపులనేప్రచారం శుద్ధ అబద్ధం

నా తండ్రి నుంచి నన్నువిడదీసేందుకు కుట్రలు



హైదరాబాద్: 'కాంగ్రెస్ మునిగి పోయే పడవ. ఆ పార్టీలో నేనెందుకు చేరతా?. చేరితే ఏంటి లాభం? నేను కాంగ్రెస్ పార్టీతో సంప్రదింపులు జరిపినట్లు జరుగుతున్న ప్రచారం శుద్ధ అబద్ధం. నేను కేసీఆర్‌కు రాసిన లేఖను కుట్రపూరితంగా లీక్ చేశారు. 2013 తర్వాత నేను కాంగ్రెస్ నేతలు మిగతా 2లో

## కవిత ఏం మాట్లాడిందో తెలీదు



- కవిత ఏం మాట్లాడిందో తనకు తెలీదని.. ఆమె వ్యాఖ్యలపై పార్టీ స్పందిస్తుందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు.
- విద్యను ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. మిగతా 2లో

# పిడుగు పడి యువకుడు మృతి.



వేపాడ **మే 31 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని శుక్రవారం కురిసిన భారీ వర్షంతో పాటు పడిన పిడుగులకు కృష్ణారాయుపేట గ్రామానికి చెందిన సిమ్మ శ్రీనివాసరావు(33) శెట్టిబలిజ కులస్తుడు పిడుగు పడి మృతి చెందాడు.ఇం దుకు సంబంధించి గ్రామస్తులు పోలీసులు అందించిన వివరాల ప్రకారం కృష్ణా రాయుడు పేట గ్రామానికి చెందిన సిమ్మ శ్రీనివాసరావు ఎప్పటిలాగే శుక్రవారం మధ్యాహ్నం పశువులను మేతకు తోలుకొని వెళ్ళాడు. గ్రామానికి సమీపంలోని ఎర్రవాని బంధ చెరువు కింద పొలంలో పశువులను మేపుతుండగా శుక్రవారం సాయంత్రం 5 గంటల సమయంలో కురిసిన భారీ వర్షంతో పాటు పడిన పిడుగులకు సిమ్మ శ్రీనివాసరావుపై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. సిమ్మ శ్రీనివాసరావు చిన్నతనంలో తండ్రి చనిపోవడంతో శ్రీనివాసరావుకి ఇద్దరు చెల్లెలు ఉండగా ఒక చెల్లెళ్లకు వివాహం చేయగా రెండవ చెల్లికి వివాహం కాలేదని రెండవ చెల్లికి వివాహం చేసిన తర్వాత తన వివాహం చేసుకోవడానికి నిర్ణయించుకున్నట్లు తల్లి కృష్ణమ్మ తెలిపారు. ఈలోగా పిడుగుపాటు తన కుమారుడికి మృత్యువై తన కుమారుని కూడా దూరం చేసిందని ఇక మా కుటుంబానికి దిక్కెవరని మాకు బ్రతుకు తెరువు ఎవరు బాధ్యత అంటూ తల్లి కృష్ణమ్మ బోరున విలపిస్తుంది. కృష్ణమ్మ విలపిస్తున్న ఆవేదనను ఓదార్చడానికి గ్రామస్తుల ఎవరితరం కాలేక పోయింది.ఈ మేరకు మృతుడు శ్రీనివాసరావు తల్లి కృష్ణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వల్లంపూడి ఎస్సై ఎస్. సుదర్శన్ కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం శృంగవరపుకోట సిహెచ్సికి తరలించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

# ఉద్యమానికి సర్పంచులు ఫోరం సంపూర్ణ మద్దతు.



జి.మాడుగుల**మే 31 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి చేస్తున్న న్యాయమైన పోరాటానికి జి మాడుగుల సర్పంచుల ఫోరమ్ సంపూర్ణ మద్దతు తెలిపిండింది. ఈరోజు మండల కేంద్రంలో గ్రామ సచివాలయం వద్ద సొలభం సర్పంచ్ ఐసారం హనుమంతరావు పర్యవేక్షణలో సమావేశం జరగగా మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు పాలమామిడి సర్పంచ్ సురబంగి రామకృష్ణ తమ మద్దతును ప్రకటించారు. ఈ షామావేశానికి ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి జిల్లా చైర్మన్ రామారావు దొర, మేధావుల కమిటీ సభ్యులు మినుముల ప్రసాద్ రావులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఆదివాసిల భావితరాలలకు శాశ్వత ఉద్యోగ నియామకల చట్టం తీసుకురావడానికి ఆదివాసి జెఏసి చేస్తున్న న్యాయమైన పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలుపారు. ప్రజలతో కలిసి ప్రత్యక్ష ఉద్యమానికి పాల్గొనడంతో పాటు, ఆయా పంచాయతీలలో ప్రతి కుటుంబం నుంచి కనీసం పది రూపాయలు చొప్పున సమీకరించి ఉద్యమ జెఏసికి అందజేయనున్నట్టు తీర్మానించారు. అనంతరం సర్పంచుల సమావేన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి ఎఎస్ఆర్ జిల్లా చైర్మన్ రామారావు దొర మాట్లాడుతూ ఆదివాసుల హక్కులు పరిరక్షణకు జెఏసి చేస్తున్న ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించిన జి మాడుగుల మండల సర్పంచులకు అభినందించారు. ప్రత్యక్ష ఉద్యమంలో పాల్గొనడంతో పాటు ప్రతి కుటుంబం నుంచి పది రూపాయలు సమీకరించి ఆ మొత్తాన్ని ఆదివాసి జేఏసీకి అందజేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసి సర్పంచులు చైతన్యవంతులై పెసా చట్టాన్ని అమలు చేసుకోగలిగితే ఆదివాసులకు స్వయంప్రతిపతి అధికారులు వచ్చినట్టేనని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో జి మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, గెమ్మెలి సర్పంచ్ సిదేరి కొండబాబు, బీరం సర్పంచ్ సూరిబాబు, వంజరి సర్పంచ్ కళ్యాణి లు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న50 సబ్సిడీతో పశువుల దాణా రైతులకు అందజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




కాకినాడ జిల్లా జగ్గంపేట **మే 31 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం ఇర్రిపాక రైతు భరోసా కేంద్రంలో రైతులకు మేలు రకమైన పశువుల దానా పంపిణీ చేసిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నాలుగు టన్నుల దాన ఇర్రిపాక గ్రామానికి మొత్తం 15 మంది పాడి రైతులకు అందించడం జరిగింది. పంతం బాబు, చీపురుపల్లి నాయుడు,మగపు గంగరాజు,గొర్రిపాటి సత్యనారాయణ,గొర్రిపాటి భాస్కర్,పిండి మహేష్, లావుడు అప్పారావు,మగపు లక్ష్మి,పిండి వెంకటేశ్వరావు. తదిత రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాడి రైతులకు మేలు రకమైన దాణాను 50% సబ్సిడీతో అందించడం జరుగుతుంది.1110/- రూపాయల ధర కలిగిన 50 కేజీల దానాను 50% సబ్సిడీతో అంటే కేవలం 555 /- రూపాయలు రైతు చెల్లించినచో 50 కేజీల దానను అందించడం జరుగుతుంది అన్నారు ఒక్కొక్క రైతుకు మూడు పశువులకు గరిష్టంగాను నెలకు 150 కేజీలు అదే మూడు నెలలకు గాను 450 కేజీలు దానాను బుక్ చేసుకోవచ్చును రైతులకు పాడి రైతులు భారత్ పసుధాన్ యాప్ నందు నమోదై ఉండవలెను. పశువులకు చెవిపోగులు వేసి ఉండవలెను, టీకాలు సకాలంలో వేయిస్తున్న పశువులు అర్హత కలిగి ఉండును.ఎస్సీ ఎస్టీ మరియు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న పాడి రైతులు అర్హులుఅన్నారు. పాడి పశువులను కలిగిన రైతు గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లి పశువుల దానను బుక్ చేసుకొనవచ్చును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# యర్రగొండపాలెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు పింఛన్ల పంపిణీ పండుగ వాతావరణం

కూటమి ప్రభుత్వమే లబ్ధిదారులకు నిజమైన భరోసా టిడిపి ఇంచార్జి ఎరిక్షన్ బాబు టిడిపి పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున





యర్రగొండపాలెం **మే 31 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని లబ్ధిదారులకు శనివారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని టిడిపి పట్టణ అధ్యక్షుడు పెరుమాళ్ల మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ, "ఒకటో తారీఖు ఆదివారం రావడంతో కూటమి ప్రభుత్వం ముందస్తుగానే ఈ నెల 31వ తేదీనే పింఛన్ల పంపిణీ చేపట్టింది. ఇది కూటమి ప్రభుత్వ ఆలోచనాశీలి పాలనకు నిదర్శనం" అని అన్నారు. అలాగే, దేశంలోనే అత్యధికంగా పింఛన్లు పెంచి ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం ముందుండి పనిచేస్తోందని, సామాన్యులకు నిజమైన భరోసా ఇస్తోందని పేర్కొన్నారు. "ఇదే నిజమైన ప్రజా సంక్షేమం," అంటూ ఆయన కూటమి పాలనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మరియు పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు. పింఛన్ అందుకున్న వృద్ధులు, వికలాంగులు ఆనందం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల ఫలితంగా సామాన్య ప్రజలు ఆదరణ పొందుతున్నారని మల్లికార్జున అన్నారు. "ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు చూస్తే మన సంకల్పం సఫలమైనట్లు తెలుస్తోంది" అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ళ మల్లిఖార్జున రావు. వేగినాటి శ్రీనివాస్,పువ్వాడ శ్రీనివాసరావు ,పెరుమాళ్ళ మోహనరావు,ఎమ్మాడిశెట్టి ప్రసాద్,మేడం కిరణ్ చేదురి కిషోర్ నటుకుల బాల విరయ్య తదితరులు పాల్గొన్నారు

## చింతపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్లో మరుగుదొడ్లు మూత.

దూర ప్రాంత ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు






కొయ్యూరు ( చింతపల్లి) అల్లూరి జిల్లా **మే 31 (అఖండ భూమి న్యూస్):** డివిజన్ కేంద్రమైన చింతపల్లి ఆర్టీసీ బస్ స్టేషన్లో గత కొంతకాలంగా మరుగుదొడ్లు మూతపడ్డాయి. దీంతో పాడేరు, భద్రాచలం, సీలేరు, కృష్ణ దేవి పేట, తదితర దూర ప్రాంతాల నుండి వచ్చే ఆర్టీసీ బస్సులు నిలుపుదల చేసే సమయాల్లో మహిళ ప్రయాణికులు బహిర్భూమికి ఇతర అవసరాలకు ఉపయోగపడే మరుగుదొడ్లు చాలాకాలంగాతాళాలు వేసి దర్శనం ఇస్తున్నాయి. దీంతో ప్రయాణికులు సమీప ప్రాంతాలకు వెళ్లి మరుగుదొడ్లు సౌకర్యాలు వినియోగించుకోవలసిన దుస్థితి నెలకొంది. దీంతో చాలామంది బస్సుల్లో దిగి మరుగుదొడ్లు లేక సమీప ప్రాంతాలకు వెళ్లడంతో బస్సులు తప్పిపోవడంతో ప్రయాణికుల కష్టాలు వర్ణనాతీతం. ఆదివాసి గిరిజన ప్రాంతంలో బస్ స్టేషన్లు అధ్వానంగా ఉండడంపై ఈ ప్రాంత ప్రజలు పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.ఈ సమస్యపై పలుమార్లు ప్రయాణికులు ఈ ప్రాంత ప్రజలు ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకుండానిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు ఆర్టీసీ అధికారులు స్పందించి మరుగుదొడ్లు సౌకర్యాలు కల్పించాలని దూర ప్రాంత ప్రయాణికులు కోరుతున్నారు.

## నేడు శ్రీశ్రీశ్రీ గుండాలమ్మ పైడమ్మ పేరంటాలు శ్రీకృష్ణ స్వాముల విగ్రహ ప్రతిష్టలు.



వేపాడ **మే 31 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని జాకేరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ గుండాలమ్మ పైడమ్మ పేరంటాలు,అలాగే శ్రీ కృష్ణ స్వామిల వారి ఆలయాలతో పాటు విగ్రహ ప్రతిష్టా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడినని గ్రామ సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు అప్పలనాయుడులు గ్రామస్తులు తెలిపారు.1వ తేదీ ఆదివారం ఉదయం నుండి గణపతి పూజతో పాటు,పూజాధి కార్యక్రమాలు, అగ్ని ప్రతిష్ట హెూమాలు,కలిశా ప్రతిష్ట, జలాధివాసం, క్షీరాధివాసం జరపబడునని అన్నారు.అలాగే సాయంత్రం 4 గంటల నుండి కలిశాలు ఊరేగింపు జరుపబడునని, జాకేరు వారిచే తప్పుడు గుళ్ళు రైవాడ వారి వారిచే చిడతలు,నిర్వహించబడిననిఅన్నారు. అలాగే 2వ తేదీన సోమవారం ఉదయం 6గంటల నుండి పూజా కార్యక్రమంలు 9గంటల నుండి శ్రీ కృష్ణా రుక్మిణి కళ్యాణం,మధ్యాహ్నం12 గంటల నుండి భారీ అన్న సమరాధన నిర్వహించబడినని తెలిపారు.అలాగే సాయంత్రం 6 గంటల నుండి బాలు రైడర్స్ విశాఖవారితో పల్సర్ బైకు ఝూన్సీ పొట్టి రమేష్ డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమం కడు రమ్యంగా నిర్వహించబడునని తెలిపారు. అలాగే రాత్రి 11 గంటల నుండి అర్జాపురం వారిచే శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చరిత్ర పాట రూపంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు కోరారు.

# పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా జగ్గంపేట**మే 31 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల కార్యక్రమంలో జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. ఇర్రిపాక గ్రామంలోని రామిశెట్టి నూకరాజు కు హెల్త్ పెన్షన్ 1500%ూ% రూపాయలు వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో పింఛనుదారులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి ఒకటవ తేదీన సెలవు దినం వస్తే ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.అదే చంద్రబాబు నాయుడు పరిపాలనకు ముందుచూపుని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు.కూటమి వచ్చిన తర్వాత వృద్ధులకు వితంతువులకు 4000 పెంచి దివ్యాంగులకు 3000 నుండి 6000, 15000 వరకు పెంచి అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు వీరి పాలిట దేవుడయ్యారని ఈరోజు అందరూ ఈ డబ్బులతో సంతోషంగా జీవిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంతం సత్యనారాయణ, జ్యోతుల సత్యమూర్తి, పంచాయతీ సెక్రెటరీ రాజన్ రాజు, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## నాతవరంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించిన

కె ఎస్ ఆర్ టీం





అనకాపల్లి జిల్లా నాతవరం మండలం **మే 31 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రమైన గ్రామపంచాయతీ వద్ద శనివారం మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది శ్రీశ్రీశ్రీ కోటమ్మ అమ్మవారి జాతర మహెూత్సవ సందర్భంగా కె ఎస్ ఆర్ టీం ఆధ్వర్యంలో నాతవరం గ్రామంలో అకాల వర్షాలు కురవడం వల్ల సీజనల్ వ్యాధులు వ్యాపించడంతో ముందస్తు చర్యలుగా మెగా వైద్య శిబిరం నిర్వహించామని దీనికి వేణుగోపాలం మల్టీస్పెషల్టి హాస్పిటల్ నర్సీపట్నం నుండి జనరల్ మెడిసిన్ డాక్టర్ పావని డాక్టర్ దే దివ్య ఇచ్చేసి ఉదయం 10 గంటల నుండి రోగులను పరీక్షించి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ జ్వరాలతో బాధపడుతున్న రోగులకు ఉచిత పరీక్షలు మందులు పంపిణీ చేశారు ఈ వైద్య శిబిరానికి నాతవరం గ్రామం నుండి 120 మంది రోగులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకొని మందులు తీసుకున్నారని కేసర్ టీం తెలిపారు కేసర్ టీమ్ కి సహకరించిన గ్రామ పెద్దలకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు నేతలు విజయ్ కుమార్ తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు పైల సూరిబాబు మాజీ ఎంపీటీసీ అప్పిరెడ్డి మాణిక్యం చింతకాయల శ్రీనివాస్ పారుపల్లి కిరణ్ శెట్టి నానాజీ శెట్టి లోవ కరక అప్పలరాజు శెట్టి లక్ష్మణమూర్తి పోలిరెడ్డి చిన్నరాజు శెట్టి బాపన్న గ్రామ పెద్దలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షానికి నేలకోరిగిన విద్యుత్ స్తంభాలు.



పాడ **మే 31 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. మండలంలోని వావిలపాడు గ్రామంలో సంజీవి మెట్ట కడకండ రోడ్డులో కూమిరెడ్డి కల్లాల సమీపంలో వరి సోంబాబు పొలం దగ్గర శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి విద్యుత్ స్తంభం నేలకొరిగింది. అలాగే బొద్దాం రామస్వామి పేట వెళ్లే రహదారిలో రైల్వే ట్రాక్ సమీపంలో విద్యుత్ స్తంభం నేలకొరగడంతో స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్తు నిలిపే ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టారు. దీంతో ఆయా గ్రామస్తులు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో విద్యుత్ అధికారులు తీసుకున్న చొరవకు అయాగ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## తాళ్లూరు మఠం లో భారీ అన్నదానం

అన్నదాన నిధి కమిటీకి 25000 రూపాయల విలువగల సౌండ్ సిస్టం బహుకరించిన ఇంజరపు దుర్గ మేరీ దంపతులు







కాకినాడ జిల్లాగండేపల్లి **మే 31 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం తాళ్లూరు జియ్యన్న మఠంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జీయర్ శాశ్వత అన్నదాన విధి కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం శనివారం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామానికి చెందిన ఇంజరపు దుర్గ శ్రీమతి మేరీ దంపతుల కుమారుడు రాజేష్ పుట్టినరోజు పురస్కరించుకుని నిర్వహించినట్లు కమిటీ పెద్దలు తెలిపారు. జీయర్ శాశ్వత అన్నదాన విధి కమిటీకి 25 వేల రూపాయల విలువగల సౌండ్ బాక్సులు ఒక యాంప్లిఫైర్ రెండు కార్డె లెస్ మైకులు బహుకరించినట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు. అన్నదాన కార్యక్రమానికి భారీ గా భక్తులు తరలివ చ్చి స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదం సుమారు 600 మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. అనంతరం దాత వింజరపు దుర్గ శ్రీమతి మేరీ దంపతులను శాశ్వత అన్నదాన కమిటీ పెద్దలు స్వామివారి శాసవస్త్రం కప్పి ఘనంగా సన్మానించారు.

## వైసిపి రాష్ట్ర యువజన విభాగం జాయింట్ కార్యదర్శిగా అచ్యుత్

అత్యుత్ ను సన్మానించిన వైసిపి నాయకులు



కొయ్యూరు అల్లూరి జిల్లా **మే31(అఖండ భూమి) :** వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం జాయింట్ కార్యదర్శిగా నియమితులైన అచ్యుతును వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్లు రీముల గంగాధర్, నీలపు సూరిబాబు, కొయ్యూరు మండల సేవాదళ్ అధ్యక్షుడు పాటి చంద్రశేఖర్, శనివారం ఘనంగా దుస్సాలుతోసన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రీముల గంగాధర్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావం నుండి కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు వస్తుంది అనడానికి అచ్యుత్ను రాష్ట్ర జాయింట్ కార్యదర్శిగా నియమించడమే నాని అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హాయములో చింతపల్లి మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్గా పనిచేసిన సేవలను గుర్తించి పార్టీలో వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతం కోసం పనిచేసిన వ్యక్తికి ఈ విధంగా అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి అల్లూరి జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడు పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అచ్యుత మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎంతో బాధ్యతాయుతమైన పదవి అప్పగించడంతో పార్టీ అభివృద్ధికి గ్రామస్థాయి నుండి బలోపేతం చేసేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ నాయకులు ఉల్లి రామ్మూర్తి గాంధీ గంగరాజు తదితరులు పాల్గొన్నారు

## డివిజన్ లో6.90 లక్షల కేజీల కాఫీ కొనుగోలు.

చింతపల్లి జిసిసి డి ఎం.బి. వెంకటేష్.



కొయ్యూరు అల్లూరి జిల్లా **మే 31 (అఖండ భూమి న్యూస్):** చింతపల్లి డివిజన్ పరిదిలో రైతులు కాఫీ పండించే ప్రాంతాలలో ఈ ఏడాది ఇంతవరకు 6లక్షల 90వేల క్వింటాళ్ల కాఫీ నీ కొనుగోలు చేసినట్టు చింతపల్లి జిసిసి డివిజనల్. మేనేజర్ బి. వెంకటేష్ తెలిపారు. కొయ్యూరు మండలంలో శనివారం పర్యటించిన ఆయన స్థానిక బ్రాంచి కార్యాలయంలో మండల పరిధిలో ఉన్న రెగ్యులర్ సెల్స్ మెన్లు, డీలర్లతో డి ఎం వెంకటేష్, బ్రాంచి మేనేజర్ విజయ్ కుమార్ ల ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డి ఎం మాట్లాడుతూ కొయ్యూరు మండల పరిదిలో 5300 కేజీల కాఫీ కొనుగోలు చేయగా పలు ప్రాంతాల్లో రైతులు పండించే కాఫీ పంట రావల్సి ఉందన్నారు. అనంతరం సెల్స్ మెన్ల సమావేశంలో డి ఎం మాట్లాడుతూ జిసిసి ఆధ్వర్యంలో నిర్వహించే డిపోలు ప్రతి నెల 1 నుంచి 15 వ తే%ొ

## ఆదోని పట్టణం దొడ్డనగేరి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల లో ఆట స్థలంలో పశువుల హాస్పిటల్ భవనం నిర్మిస్తున్నారు. తక్షణమే తొలగించాలని, ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.....



**మే 31 (అఖండ భూమి న్యూస్):** ఈ సమస్యను ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ జిల్లా కార్యదర్శి బాలు మాట్లాడుతూ...... దొడ్డనగేరి గ్రామంలో ఆటస్థలం ( గ్రౌండ్) పొలాలకు వెళ్లే దారి కోసం, ఇండ్లకు వెళ్లే రోడ్డు కోసమైతేనేమి, వాటర్ ట్యాంక్ కోసం అయితే నేమీ, షాపుల కోసం అయితే నేమి ఇప్పటికే చాలా స్థలము ఆక్రమించబడింది. ఇలా ప్రతిదీ కట్టుకుంటూ వెళ్తే విద్యార్థులకు ఆట స్థలం ఎక్కడ మిగులుతుంది....??? మరి ఇప్పుడు పశువుల హాస్పిటల్ కోసం పాఠశాల ఆట స్థలం భవన నిర్మాణం చేపడుతున్నారు.... దీన్ని ఇప్పుడు ఆపకపోతే భవిష్యత్తులో భావితరాల విద్యార్థులకు ఆట స్థలం మిగలదు అలాగే జూన్ 12 నాటికి పాఠశాలలు ఓపెన్ అవుతా ఉన్నాయి...దాదాపుగా 1100 మంది విద్యార్థులు చదువుకోడానికి వస్తున్నారు..... కాబట్టి తక్షణమే ఆట స్థలాన్ని కాపాడాలని సబ్ కలెక్టర్ గారికి తెలియజేయడం జరిగింది....

## ఆక్రమణ లో ఉన్న ప్రభుత్వ స్థలం స్వాధీనం.



జి.మాడుగుల,**మే 31 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టిన వాటిని తొలగించి భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నట్టు ఎమ్మార్వో రాజ్ కుమార్ రెడ్డి తెలిపారు. మండలంలో సింగర్భ పంచాయతీ పరిధిలో సుమారు 30 సెంట్లు భూమిని ఆక్రమంగా స్వాధీనం చేసుకుని ఇల్లు నిర్మించుకున్నారని, ఆ భూమిని గుర్తించి శనివారం కట్టడాన్ని కూల్చేసి 30 సెంట్లు స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ భూమిలో ఎవరు అక్రమ నిర్మాణాలు చేపట్ట రాదని ఆయన హెచ్చరించారు.

## 5వ రోజు కొనసాగిన యోగాంధ్ర కార్యక్రమం

ఎంపిడిఓ. సిహెచ్ సూర్యనారాయణ





వేపాడ **మే 31 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన వేపాడ జిల్లా పరిషత్ హైస్కూల్లో 5వ రోజు యోగాంధ్రా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ సూర్యనారాయణ అన్నారు. అలాగే జూన్ 3వ తేదీ నుండి గ్రామ సచివాలయం పరిధిలో సచివాల సిబ్బందిచే గ్రామస్తులకు యోగాంధ్ర శిక్షణ నేర్పించడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఉత్సాహవంతులు తమ పేర్లను సచివాలయంలో నమోదు చేసుకోని యోగాంధ్ర శిక్షణకు హాజరవాలన్నారు. గ్రామ సచివాలయ పరిధిలో జూన్ 18 వరకు యోగా ఆంధ్ర శిక్షణ కార్యక్రమం,కొనసాగుతుందన్నారు. అలాగే జూన్ 21న యోగా డే సందర్భంగా విశాఖలో జరిగే యోగా ఆంధ్రాడేకు ప్రధానమంత్రి మోదీ హాజరవుతారన్నారు. ఈ యోగాంధ్ర శిక్షణ కార్యక్రమంలో శిక్షణ తీసుకున్న ఉత్సాహవంతులైన గ్రామస్తులు ఆ కార్యక్రమానికి హాజరవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ పి.వెంకట్రావు, పంచాయతీ విస్తరణాధికారి రవికుమార్, పంచాయతీరాజ్ ఏఈ ఆలీ, ఆయుష్ వైద్యాధికారి, పి హెచ్ సి వైద్యాధికారి, సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితని కలిసిన తెలంగాణ జాగృతి యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్ సంపత్ గౌడ్ దంపతులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 31 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ జాగృతి వ్యవస్థపక అధ్యక్షురాలు, ఉమ్మాడి నిజామాబాద్ %ఽ% కామారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ కవిత ని హైదరాబాద్ లోని తెలంగాణ జాగృతి నూతన కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర జాగృతి యూవజన విభాగం కన్వినర్ ఎదురు గట్ల సంపత్ గౌడ్ ని నియమించినందుకు శనివారం ఎమ్మెల్సీ కవిత కి బొకే ఇచ్చి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపిన సంపత్ గౌడ్ దంపతులు. తెలంగాణ జాగృతి పటిష్టం కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న కరోనా కేసులు అభద్రతలో భాగ్యనగర వాసులు

మాస్కు లేకుండా మహిళలు..





**రంగారెడ్డి మే 31 (అఖండ భూమి న్యూస్):** గడచిన వారం రోజుల క్రితం నుంచి కరోనా కేసులు దేశవ్యాప్తంగా మళ్లీ యాక్టివ్గా మారుతున్నాయి.. ముఖ్యంగా రోజురోజుకి కూడా కరోనా కేసుల సంఖ్య పెరుగుతూనే ఉండడంతో అటు భారతీయులతో పాటు ఇతర దేశస్తులు కూడా భయపడుతున్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపిన తాజా లెక్కల ప్రకారం నిన్న రోజున ఒక్కటే 1,828 యాక్టివ్ కేసులు నమోదయాయని ఇప్పుడు మొత్తం అంతా సంఖ్య కలుపుకొని 2,710 వరకు కరోనా కేసుల సంఖ్య పెరిగిందట. ముఖ్యంగా కరోనా మరణాల సంఖ్య 15 కి చేరిందని మహారాష్ట్రలో 6 మంది మరణించారంటూ అధికారులు తెలియజేస్తున్నారు. అలాగే గుజరాత్ వంటి ప్రాంతంలో ఎనిమిది నెలల శిశువుకి కూడా కరోనా పాజిటివ్ రావడంతో ఆక్సిజన్ అందిస్తున్నారట. ముఖ్యంగా అత్యధికంగా పాజిటివ్ కేసులు నమోదైన రాష్ట్రాలలో కేరళ మొదటి స్థానంలో ఉందని. ఆ తర్వాత మహారాష్ట్ర 424, ఆ తర్వాత ఢిల్లీలో 494 కేసులు గుజరాత్ లో 223 కేసులు నమోదయ్యాయని తెలియజేశారు. రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా కరోనా కేసుల విషయానికి వస్తే ఆంధ్రప్రదేశ్లో 16 తెలంగాణాలో మూడు కేసులు యాక్టివ్ గా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.. అలాగే గోవాలో 7, మధ్యప్రదేశ్లో 10, జమ్మూ కాశ్మీర్ ,పంజాబ్ వంటి ప్రాంతాలలో నాలుగు కేసులు నమోదయ్యాయట. హిమాచల్ ప్రదేశ్లో ఇప్పటివరకు ఒక్క యాక్టివ్ కేసు కూడా కనిపించలేదట. ఈ నెలలోనే ఈ కరోనా మహమ్మారి వల్ల 7మంది మరణించారని ఆరోగ్య అధికారులు తెలియజేస్తున్నారు.. కరోనా దగ్గరికి రాకుండా పలు రకాల జాగ్రత్తలను తీసుకుంటూ ఉండడమే కాకుండా పౌష్టికమైన ఆహారాన్ని కూడా తింటూ ఉండాలని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా బయటికి వెళ్లి వచ్చిన తర్వాత స్నానం చేయడం ముఖ్యమని.. శానిటైజర్ వంటి వాటిని ఉపయోగించడం మంచిదని తెలుపుతున్నారు. పిల్లలను, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడేవారు, వృద్ధులను వీలైనంత వరకు బయటికి పంపించకుండా చూసుకోవాలని హెచ్చరిస్తున్నారు.

## పదవీ విరమణ సన్మాన మహోత్సవం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఎమే 31 (అఖండ భూమి న్యూస్):**కామారెడ్డి జిల్లాలో పని చేస్తున్న నలుగురు అధికారులు పదవీ విరమణ పొందిన సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సన్మాన సభ జరిగింది. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఎన్.భీమ్ కుమార్ ,ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.ప్రభాకర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ జయంత్ రెడ్డి ,దోమకొండ మండల తహసీల్దార్ సంజయ్ రావు , పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , అదనపు కలెక్టర్ – రెవెన్యూ విక్టర్ , బాన్స్ వాడ సబ్ కలెక్టర్ కిరణ్ మయి , ,కామారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి వీణ , జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రాజారామ్ , విశిష్ట అతిధులుగా పాల్గొన్నారు.. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ కింద స్థాయి నుండి ఉద్యోగ జీవితం ప్రారంభించి నేడు జిల్లా అధికారులు గా పదోన్నతి పొంది 30 సం. లకు పైగా సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు..అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ. వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో తులతూగాలని కాంక్షించారు. సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ. విరమణ పొందిన ఉద్యోగులు సమయం వృధా చేయకుండా మంచి పనులకు ఉపయోగించాలని సూచించారు. తర్వాత జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘన సన్మానం చేశారు.

# పుణ్య శ్లోక అహల్యబాయి హోల్కర్ 300 వ జయంతి వేడుకలు





తూర్పుగోదావరి బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ,



రాజమహేంద్రవరం **మే 31 (అఖండ భూమి న్యూస్):** జెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుపాటి పురందేశ్వరి గారి సూచన మేరకుఈ రోజు పుణ్య శ్లోక అహల్యబాయి హోల్కర్300 జయంతి సందర్భంగా రాజమండ్రి బిజెపి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర గారి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఉదయం 10 :30గంటలకు వై జంక్షన్ నుండి మంజీరా హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం మంజీరా హాల్ అహల్యబాయి హోల్కర్ 300 జయంతి సుమారు 3000 మంది మహిళామృతులతో ఘనంగా నిర్వహించారు ముందుగా చిన్నారులు సంస్కృత కార్యక్రమాలతో వచ్చిన కార్యకర్తలని అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఛత్తీస్గఢ్ ఉప ముఖ్యమంత్రి అరుణ్ సాహూ మరియు ఎమ్మెల్సీ సోము వీర రాజు గారు అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి గారు ఎక్స్ ఎమ్మెల్సీ మాధవ్ గారు అహిల్యాబాయి. హోల్కర్ గారి జీవిత విశేషాలు మరియు ఆవిడ పునరుద్ధించిన దేవాలయాలు సాహసోపేత కార్యక్రమాలు గురించి కూలంకషంగా కార్యకర్తలకు వివరించారు ఆవిడ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి అని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నిర్మల గారు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సాలిగ్రామ లక్ష్మీ ప్రసన్న , రేలంగి శ్రీదేవి , నరస పల్లి హారిక , జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మద్దిపాటి రజనీ , పన్నాల లక్ష్మీ ప్రసన్న , రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి ,తపన చౌదరి , పరిమి రాధా , అడబాల రామకృష్ణ , ఉన్ని కృష్ణన్, కృష్ణ భగవాన్ , రంగళ గోపి , కోడూరి లక్ష్మీనారాయణ ,క్షత్రియ బాలసుబ్రమణ్యం సింగ్ , కందుకూరి మనోజ్ , పొట్లూరి రామ్మోహన్ రావు కొరగంటి సతీష్ , జిల్లా మీడియా ఇంచార్జ్ వీర వీరాంజనేయులు, కందికొండ రమేష్, ఏనాపూ ఏసు, కాలేపు సాయి , కాకరాల పవన్ కుమార్, చింతపల్లి సతీష్, పొన్నంగి పవన్, రవిశంకర్, డా.ఉమ దేవి,ఆశిష్, ఖండవల్లి రావణ్, అడబాల గణపతి, మోదీ సత్తిబాబు, ఆడప వరప్రసాద్, నీళ్ల ప్రసాద్, కొల్లాపూర్ శ్రీను, బిజే వైఎంసాయి. వివిధ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎండియు వాహనాల తొలగింపు దారుణం

ప్రభుత్వ నిర్ణయంతో రోడ్డున

పడ్డ 18,600 కుటుంబాలు

ఇంకా రెండేళ్ల కాల పరిమితి

ఉన్నా ఎందుకు తొలగించారు

టిడిపి కార్యకర్తలకు షాపులు

కేటాయింపు కోసమే ఈ కుట్ర

షాపుల కేటాయింపులోనూ ఎమ్మెల్యేలు లక్షలు

డిమాండ్ చేస్తున్నారట

ప్రజలను నమ్మించి ఓట్లు

వేయించుకుని ఇదేం పని

హైకోర్టును ఆశ్రయించాం ..

మూడు వారాలు గడువు కోరిన ప్రభుత్వం

లిన్యాయ పోరాటం కొనసాగిస్తాం ..

అండగా నిలబడతాం

లిఎండియు ఆపరేటర్ల నిరసన ర్యాలీలో మాజీ

ఎంపీ భరత్





రాజమహేంద్రవరం **మే 31 (అఖండ భూమి న్యూస్):** రేషన్ సరుకులను నేరుగా ఇంటికే చేర్చాల్లన్న మంచి లక్ష్యంతో ఏర్పాటుచేసిన ఎండియు ఆపరేటర్ల వ్యవస్థ సక్రమంగా పనిచేస్తున్నప్పటికీ ఎందుకు తొలగించాల్సి వచ్చిందని మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ప్రశ్నించారు. ప్రజల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించాలని లక్ష్యంతో ఎండియు ( మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్ ) రేషన్ పంపిణీ చేసే వాహనాలను గత వైసిపి ప్రభుత్వం ఏర్పాటుచేయడం వలన మంచి ఫలితాలు వచ్చాయని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ, ఎండియు ఆపరేటర్ల జిల్లా యూనియన్ ఆధ్వర్యాన మెయిన్ రోడ్డులో శనివారం ర్యాలీ నిర్వహించారు. రేషన్ వాహనాల డ్రైవర్లు, హెల్పర్లు పాల్గొన్న ఈ ర్యాలీలో మాజీ ఎంపీ భరత్ కూడా పాల్గొని సంఘీభావం తెలిపారు. ఎపి ఎండియు ల ఐక్యత వర్ధిల్లాలి, కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి, మాకు న్యాయం చేయాలి అంటూ నిరసన కారులు నినదించారు. ఈసందర్భంగా మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన గత నాలుగు సంవత్సరాలు కాలంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 18 వేల 600 మంది ఎం డి యూ వ్యాన్లపై ఆధారపడి జీవిస్తున్నారని గుర్తుచేసారు. నేరుగా రేషన్ ఇంటికి చేర్చే విధానంతో చాలామంది వృద్ధులు, మహిళలు ఎంతో ఆనందంగా ఉన్నారని ఆయన అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం జూన్ 1 నుంచి ఎం డి యూ వ్యాన్లు తొలగిస్తున్నట్లు ప్రకటించడంతో వాటిపై ఆధారపడి జీవిస్తున్న సుమారు 9,300 మంది నిరుద్యోగులు గా రోడ్డున పడ్డారని భరత్ ఆవేదన చెందారు. కూటమి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని ఎండియు ఆపరేటర్లకు న్యాయం చేయాలనీ ఆయన డిమాండ్ చేసారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 2027 వరకు ఎండీయూ వ్యాన్లు నిర్వహించుకునేందుకు అనుమతులు ఉన్నప్పటికీ ఉన్నఫళంగా తొలగించడం దారుణమన్నారు ఇప్పటికే ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయించి లంచ్ మోషన్ మూవ్ చేసినట్లు భరత్ ప్రస్తావించారు. హై కోర్టు కూడా వివరణ కోరిందని, అయితే ప్రభుత్వం తరపున పెద్దఎత్తున లాయర్లు కోర్టుకి వచ్చి, ఇది ప్రభుత్వ విధానమని, ఖర్చు అదా అవుతుందని, అందుకే మూడు వారాలు గడువు కావాలని కోరారని, అయితే లిఖిత పూర్వక వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశిస్తూ ప్రభుత్వానికి మూడు వారల గడువు ఇచ్చిందని ఆయన వివరించారు. న్యాయం జరిగే వరకు న్యాయ పోరాటం కొనసాగిస్తామన్నారు. ఎన్నికల ముందు ఇష్టం వచ్చినట్లు వాగ్దానాలు ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక హామీలు నెరవేర్చడం లేదు సరికదా ప్రతి వర్గాన్ని దెబ్బతీసేలా నిర్ణయాలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని భరత్ ఎద్దేవా చేసారు. ఈ ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతోందని, అయితే ఏ వర్గం ప్రజలు అయినా సంతోషంగా ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు. తల్లికి వందనం అని చెప్పి , ప్రతితల్లికి పంగనామం పెట్టారని, విద్యార్థులందరికీ ఫీజు రీఎంబర్స్ మెంట్ చేస్తామని చెప్పి ఇంతవరకు చేయలేదని భరత్ విమర్శించారు. పెట్టేవాళ్లమే తప్ప కడుపులు కొట్టేవాళ్ళం కాదని పదేపదే చెప్పిన కూటమి నాయకులు అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్లను పక్కన పెట్టేశారని ఆయన ధ్వజమెత్తారు. . 29వేలమంది రేషన్ డీలర్లు ఉండగా, మరో ఆరువేలమందిని కొత్తగా తీసుకుంటున్నారని, అయితే తెలుగుదేశం నాయకులు, అనుయాయులకు కట్టబెట్టడానికి ఎమ్మెల్యేలు లక్షల రూపాయలు డిమాండ్ చేస్తూ, జేబులు నింపుకునే కార్యక్రమాలు చేస్తున్నారని భరత్ ఆరోపించారు. ఒక్కొక్క రేషన్ డిపోకు ఐదు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి కూడా వచ్చిందన్నారు. దీన్ని బట్టి ఎమ్మెల్యేలు ఎక్కడా వదలకుండా ఎక్కడబడితే అక్కడ దోచుకునే వ్యవస్థను ఇంతవరకు ఎక్కడా చూడలేదని భరత్ వాపోయారు. ఎండియు ఆపరేటర్లకు కూటమి ప్రభుత్వం అన్యాయంచేస్తూ ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడడం దారుణమన్నారు. ఎండియు ఆపరేటర్లు చేస్తున్న పోరాటానికి అండగా ఉంటామని, న్యాయం జరిగేవరకు పోరాడతామని చెప్పారు. రుడా మాజీ చైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి, వైఎస్ఆర్సిపి మాజీ ఫ్లోర్ లీడర్ గుత్తుల మురళీధర్, వైఎస్ఆర్సిపి కార్మిక నాయకుడు వాసంశెట్టి గంగాధరరావు, సప్ప ఆది నారాయణ, వైఎస్ఆర్సిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, అధికార ప్రతినిధి కానుబోయిన సాగర్, వైసిపి నాయకులు మజ్జి అప్పారావు, కాటం రాజినీకాంత్, సంకీస భవాని ప్రియ, బిల్డర్ చిన్న, ముప్పన శీను, తిరగాటి దుర్గ, గుడాల ప్రసాద్, సాల సావిత్రి, అనంతలక్ష్మి, అను యాదవ్, కృష్ణవేణి, అనురాధ, ఎండియు ఆపరేటర్ల యూనియన్ నాయకులు అరె చిన్ని, గారా శ్రీనాథ్, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి బృందావన క్షేత్రం 15వ వార్షికోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భేరి రామచందర్ యాదవ్







**రంగారెడ్డి మే 31 (అఖండ భూమి న్యూస్):** నేతాజీ నగర్ కాలనీలో ఆలయ ప్రధాన అర్చకులు జోషి రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో శ్రీ సాయి బృందావనం క్షేత్రం 15వ వార్షికోత్సవ పండుగ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. గుల్మోర్ పార్క్ నేతాజీ నగర్ లో సాయిబాబా మందిరం నిర్మాణం చేసి 15 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భం పురస్కరించుకొని వార్షికోత్సవ వేడుకలు పండుగ వాతావరణం లో ఘనంగా జరుపుకోవడం జరిగింది పూజ, హోమం, అర్చనలు, భజన కార్యక్రమాలు మరియు భక్తులందరూ పాల్గొని అర్చనలు చేయిస్తూ సంతోషంగా కాలనీవాసులు దేవాలయంలో సాయిబాబాను దర్శించుకున్నారు. నేతాజీ నగర్ గుల్ మోహర్ పార్క్ డాక్టర్స్ కాలనీ వాసులు పాల్గొన్నారు, అనంతరం తెలుసా శేరిలింగంపల్లి వాసులు నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ జె.ఎ.సి. చైర్మన్ పాల్గొని పూజలు చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేయడం జరిగిందని ముఖ్యఅతిథిగా వచ్చిన బేరి రామచంద్ర యాదవ్ తన సందేశంలో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికంగా సాయిబాబా గుడిని ప్రతిరోజు లేదా ప్రతి గురువారం మీకు వీలున్నట్లు సందర్శించుకుని సాయిబాబాని తమ తమ సమస్యలు విన్నవించుకోవాల్సిందిగా మరియు ప్రశాంతత అనేది దేవాలయము గుడిలోనే ఉంది సమస్యలు కూడా తీరిపోతాయి కష్టసుఖాలు జీవితంలో భాగమే. భక్తు లందరూ వార్షికోత్సవం పూజ వేడుక కు విచ్చేసి సహకరించి, పాల్గొని సఫలం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. కాలనీవాసులే కాకుండా చుట్టుపక్కల శేర్లింగంపల్లి వాసులు కూడా రావడం ఆనందాన్నిచ్చిందని రామచందర్ యాదవ్ పేర్కొన్నారు పూజారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ గొప్పగా పూజా కార్యక్రమాలు హోమం కార్యక్రమాలు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా చేసినందుకు పూజారితో పాటు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటూ ప్రతి సంవత్సరం ఇలాగే ఉత్సాహంగా వార్షికోత్సవం జరుపుకుందామని అందరికీ అభివందనాలు తెలియజేసుకుంటూ భగవంతుని ప్రార్థించారు పూజా కార్యక్రమంలో మేస్త్రి వెంకటేశ్వర్లు కుటుంబం, నరసింహ మేస్త్రి కుటుంబం, సాయి భక్త బృందం ఆగమయ్య గౌడ్ యాకయ్య గౌడ్ కుటుంబ సభ్యులు, కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, యోగా గురువు గారెల వెంకటేష్ ముదిరాజు కుటుంబ సభ్యులు, నాగేష్ నాయక్, ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ బోటిక్ యజమాని కుషన్ రెడ్డి కుటుంబ సభ్యులు, నారాయణ, సాయి భక్తురాలు లలిత, సాయి సేవా భక్తురాలు పెద్ద ఎత్తున పాల్గొని మందిరంలోసాయిబాబాను దర్శించుకున్నారు

అఖండ భూమి

ఆదివారం 01-06-2025

# డీజీపీ పదవి కోసం పోటాపోటీ ఇద్దరు ఐపీఎస్ ల ఎదురుచూపులు

**హైదరాబాద్ మే 31 (అఖండ భూమి న్యూస్):** ఇప్పుడు ఈ ప్రశ్న పోలీస్ శాఖను, రాజకీయ నేతలను తొలిచేస్తున్నది. పోలీస్ శాఖలో అత్యున్నతమైన ఈ పోస్టు కోసం ఆ శాఖలో ఇద్దరు అధికారుల మధ్య కనిపించని యుద్ధం జరుగుతున్నది. ఎంతో సమర్థులైన ఆ ఇద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఎటూ తేల్చుకోలేకపోతున్నట్టు తెలిసింది. దీంతో వారిద్దరూ ఎవరిస్థాయిలో వారు పైరవీలు సాగిస్తున్నట్టు సమాచారం. అందివచ్చిన ఏ అవకాశాన్నీ వదులుకోకుండా ఒకరు ఢిల్లీ స్థాయిలో, మరొకరు రాష్ట్రస్థాయిలో పట్టువదలని విక్రమార్కుల్లా ప్రయత్నిస్తున్నారు. వీరిలో ఒకరికి సీనియర్ ఐపీఎస్‌గా, మంచి అడ్మినిస్ట్రేటర్‌గా పేరున్నప్పటికీ డీజీపీ పదవి దక్కేలా మేనేజ్ చేసుకునే రాజకీయ వ్యవస్థ లేదు. అదే పోస్టును ఎప్పట్నుంచో ఆశిస్తున్న మరో సీనియర్ ఐపీఎస్‌కు ప్రభుత్వ పెద్దలతో మంచి సంబంధాలున్నప్పటికీ ఇటీవల ఆయన పనితీరు కొంత ఇబ్బందికరంగా మారడంతోపాటు భూదాన్ పోచంపల్లి భూముల వ్యవహారం ఆయన మెడకు చుట్టుకున్నది. దీంతో ఎలాగోలా ఆ కేసును క్లియర్ చేసుకునే పనిలో ఆ అధికారి నిమగ్నమయ్యారు. రెండుసార్లు త్రుటిలో చేజారిన పోలీస్ బాస్ పదవిని ఈ సారి ఎలాగైనా దక్కించుకోవాలనే కసితో ఇంకో సీనియర్ అధికారి ఢిల్లీస్థాయిలో ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం.

**మళ్లీ జూనియర్‌కే పగ్గాలా?...**

ఈసారి కూడా తనకంటే మూడేండ్ల జూనియర్‌కు డీజీపీ పదవి వస్తే ఎలా? అని ఓ సీనియర్ ఐపీఎస్ మథనపడుతున్నట్టు వినికిడి. మహేందర్‌రెడ్డి తర్వాత ఆ స్థాయిలో మంచి అడ్మినిస్ట్రేటర్‌గా, శాంతిభద్రతలను అనునిత్యం కాపాడే మంచి పాలనాదక్షుడిగా పేరున్నప్పటికీ పోలీస్ బాస్ పదవి వరించకపోవడం ఆయన్ని ఆలోచనలో పడేసిందని పలువురు సీనియర్ ఐపీఎస్‌లు చెప్తున్నారు. డిగ్రీ కాగానే ఐపీఎస్ కొట్టిన ఆయన.. పోలీస్ శాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు. ఎలాంటి అవినీతి మరకలు లేని ఆయన.. ఎక్కడ పోస్టింగ్ ఇచ్చినా తనదైన మార్కు చూపించారు. రాజకీయ నాయకుల మాటలు వినకుండా ఆయన న్యా యం వైపే నిలబడ్డ సందర్భాలు అనేకం ఉన్నాయి. గత ఎన్నికల సమయంలో హైదరాబాద్ కమిషనర్‌గా ఉన్న ఆయన్ను ఎన్నికల సంఘం పక్కన



పెట్టడం మినహా ఎలాంటి రిమార్కూ లేదు.

**ఆయన మెడకు భూదాన్ భూముల కేసు...**

భూదాన్ భూముల భూములలో ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు ఉండటం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగా రంలోని 181, 182, 194 195వ సర్వే నంబర్లలో పలువురు సీనియర్ ఐఏఎస్, ఐసీఎస్‌లు భూదాన్ భూములు కొన్నారు. ఈ వ్యవహారంపై సీబీఐ, ఈడీ దర్యాప్తునకు ఆదేశించాలని దాఖలైన పిటిషన్‌పై ఇటీవల హైకోర్టు విచారణ చేపట్టింది. ఆ కుంభకోణంలో ఐపీఎస్, ఐఏఎస్‌లు ఉండటంపై విస్మయం వ్యక్తంచేసింది. ఆ భూములు అన్యాక్రాంతం కాకుండా చూసేందుకు ఎలాంటి లావాదేవీలను అనుమతించవద్దని తేల్చిచెప్పింది. ఈ బాగోతంలో ఉన్నతాధికారుల పాత్ర ఉన్న ట్టు తీవ్ర ఆరోపణలు వచ్చినందున వారిపై వ్యాజ్యాన్ని ఉపసంహరించుకునేందుకు పిటిషనర్‌ను అనుమతించరాదని హైకోర్టు రిజిస్ట్రీకి ఉత్తర్వులు జారీ చేసింది. ఆ భూముల్లో కొంత భాగాన్ని డీజీపీ రేసులో ఉన్న సీనియర్ ఐపీఎస్ తన భార్య పేరుతో కొనుగోలు చేశారు. ప్రస్తుతం హైకోర్టు ముందున్న ఈ కేసు ఆయన కెరీర్‌లో ఓ రిమార్కుగా మారే ప్రమాదం ఉందని పలువురు భావిస్తున్నారు. దీనితోపాటు వికారాబాద్ జిల్లా లగచర్లలో భూసేకరణపై చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు, కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారంలో హెచ్‌సీ యూ విద్యార్థుల ఆందోళనలపై ఆయన తమను అప్రమత్తం చేయలేదని ప్రభుత్వ పెద్దలు ఆగ్రహంతో ఉన్నట్టు వినికిడి.

**ఆ ఇద్దరి వర్గపోరుతోనే తాత్సారం..**

రెండోసారి ఐదుగురు డీజీపీ ర్యాంకు అధికారుల జాబితాతో ఫైల్ యూపీఎస్సీకి వెళ్లింది. డీజీపీ పోస్టు కోసం పోటీపడుతున్న ఇద్దరు ఐపీఎస్‌ల వర్గపోరు వల్లే ఆ ఫైల్ రాక ఆలస్యమైనట్టు విశ్వనీయ సమాచారం.

**యూపీఎస్సీకి వెళ్లిన జాబితా ఇదే..**

యూపీఎస్సీకి పంపిన జాబితాలో సీనియార్టీ ప్రకారం ప్రధానంగా రవిగుప్తా, సీవీ ఆనంద్, శివధర్‌రెడ్డి, సౌమ్య మిశ్రా, శిఖా గోయెల్ పేర్లు ఉన్నట్టు తెలిసింది. తెలంగాణ నుంచి డిప్యూటేషన్‌పై సెంట్రల్ ఇంటెలిజెన్స్ బ్యూరో డీజీ హోదాలో పనిచేస్తున్న వినాయక్ ప్రభాకర్ ఆప్టే మళ్లీ తెలంగాణకు వచ్చే అ వకాశాలు లేవు. సీనియార్టీలో అందరికంటే ముం దున్న హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తా ఇ ప్పటికే తెలంగాణకు డీజీపీగా పనిచేశారు. ఈ ఏడాది చివర్లో ఆయన పదవీ విరమణ చేయనున్నారు.

**ఒకేసారి పర్మినెంట్ డీజీపీ...**

డీజీపీ పదవికి యూపీఎస్సీ నుంచి వచ్చే జాబితా లో సీనియార్టీ ప్రకారం రవిగుప్తా, సీవీ ఆనంద్, శివధర్‌రెడ్డి పేర్లు ఉంటాయని భావిస్తున్నారు. రాష్ట్ర సర్వీసులపై వినాయక్ ప్రభాకర్ ఆప్టేకు మొదట్నుంచే ఆసక్తి లేకపోవడంతో ఆ స్థానంలో శిఖా గోయెల్ పేరు కూడా యూపీఎస్సీ ప్రతిపాదించవచ్చని తెలుస్తున్నది. అదే జరిగితే డీజీపీ పదవి దక్కే అవకాశం శిఖా గోయెల్‌కే ఎక్కువగా ఉందని అంటున్నారు. సెప్టెంబర్‌లో నియమితులయ్యే డీజీపీ తెలంగాణకు పూర్తిస్థాయి పోలీస్ బాస్‌గా సేవలందించనున్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు. తాడే బోయిన రామస్వామి.



పొగాకు వ్యతిరేక దినోత్సవం...

**రంగారెడ్డి మే 31 (అఖండ భూమి న్యూస్):** పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ముద్రించిన ఎగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం వలన వచ్చే ఆరోగ్య సమస్యలతో పాటు జరిగే అనర్థాలను తెలియజేసే గోడ పత్రికను ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సి. హెచ్. వై. శ్రీనివాస కుమార్ ఏసీపీ మియాపూర్ గోడ పత్రికను ఆవిష్కరించి తదనంతరం మాట్లాడుతూ 31మే 1988 నుండి ప్రపంచ ఆరోగ్య సంస్థవారు 'ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఒక నినాదంతో నిర్వహించుచున్నారు. ఈ సంవత్సరపు నినాదం 'అప్పీలును బహిర్గతం చేయడం,పొగాకు పరిశ్రమ వ్యూహాలను బహిర్గతం చేయడం' జరిగిందన్నారు,ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం పొగాకు, మరియు పొగాకు ఉత్పత్తుల వలన ప్రజలకు, ప్రజారోగ్యానికి, సమాజానికి, పర్యావరణానికి కలిగే హాని గురించి అవగాహన పెంచడమన్నారు. పొగాకు, పొగాకు ఉత్పత్తులను సేవించడం వలన ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 80 లక్షల మరణాలు సంభవిస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలు తెలియజేస్తున్నాయన్నారు.ముఖ్యంగా యువత ధూమపానానికి బాగా ఆకర్షితులవుతున్నారు. పొగ త్రాగడం వలన ఊపిరితిత్తుల, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల క్యాన్సర్, ఉదరకోశ క్యాన్సర్ తో పాటు క్షయ, దంత క్షయం, అల్సరు, గ్యాస్ ట్రబుల్ వంటి సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు.పొగాకులో ఉండే నికోటిన్ అనే రసాయనం వలన రక్తపోటు, పక్షపాతము, జ్ఞాపకశక్తి కోల్పోవడం, జీర్ణ సమస్యల వంటి అనేక అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందని వైద్యులు తమ నివేదికల ద్వారా హెచ్చరిస్తున్నారన్నారు,భారతదేశంలో స్మోకింగ్ కారణంగా యేట 13.5 లక్షల మంది మృత్యువాత పడుతున్నారని నివేదికలు తెలియజేస్తున్నాయి. పొగాకు, పొగాకు ఉత్పత్తులైన సిగరెట్లు, సిగారు, గుట్కా, పాన్ పరాగ్, హుక్కా, బీడీ, నశ్యము, మొదలైన వాటిని అనేక రూపాలలో వినియోగిస్తున్నారు. నములటం, పీల్చటం లాంటి మొదలైన పద్ధతులలో వీటిని ఉపయోగించే వారితో పాటు వారి ప్రక్కన ఉండి పొగ పీల్చే వారు కూడ పైన ఉదహరించిన రోగాలబారిని పడతారని వైద్యులు చెబుతున్నారు. దీనినే సెకండ్ హ్యాండు స్మోకింగ్ అంటారు. ఈ సెకండ్ హ్యాండు స్మోకింగ్ ప్రభావం పిల్లలపై అధికంగా ఉంది. ఒక సిగరెట్ కనుక త్రాగితే మనిషియొక్క జీవితకాలంలో 20 నిమిషాల ఆయుష్షు తగ్గినట్టే. ఈ పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం వలన ఆరోగ్యం క్షీణించడం, ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా చివరకు ప్రాణనష్టము కూడా జరుగుతుంది. ఆరోగ్యమే మహా భాగ్యము కావున ఈ పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగానికి దూరంగా ఉన్నప్పుడే మన ఆరోగ్యం మన చేతులలో ఉంటుంది. పొగాకు ఉత్పత్తుల వినియోగం ఎగుమతులలో చైనా మరియు ఇండియా ప్రథమ, ద్వితీయ స్థానాలలో ఉంటే బ్రెజిల్, జింబాబ్వే ఆ తరువాత స్థానాలలో ఉన్నాయి. భారతదేశంలో గుజరాత్, ఆంధ్రప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, కర్నాటకలలో పొగాకును ఎక్కువగా పండిస్తున్నారు. ప్రతి ఒక్కరూ పొగాకు మరియు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండి యోగా, ధ్యానం మొదలైన మంచి అలవాట్లతో పాటు పౌష్టికాహారం తీసుకుని మంచి జీవనంతో ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలి" అని అన్నారు.పొగాకు సేవించే వారు వాటిని మానాలంటే పొగ త్రాగాలనిపించినప్పుడు ఆరోగ్యకరమైన చిరు తిండ్లను తినడం ద్వారా, నారింజ, బత్తాయి, ద్రాక్ష మొదలైన పండ్లు తినడం లేదా రసాలను త్రాగడం, చ్యూయింగ్ గమ్ నమలడం, చ్యాక్లెట్లను తినడం ద్వారా, పుదీనా ఆకులు నమలడం, లేదా పుదీనా నీరు త్రాగడం ద్వారా, పచ్చి కూరగాయలు తినడం ద్వారా మంచినీరు ఎక్కువగా త్రాగడం ద్వారా, దాల్చిన చక్క, లవంగాలు, యాలకులు నమలడం ద్వారా గోరువెచ్చని పాలు త్రాగడం ద్వారా, నిమ్మకాయ నీరు త్రాగడం ద్వారా ఆ అలవాట్లను మానవచ్చని తెలిపారు.దీనికి సంకల్ప బలం ఉంటే చెడు అలవాట్లకు దూరంగా ఉండవచ్చున్నారు, తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మారబోయిన సదానంద యాదవ్ సభ్యులు జనార్ధన్, పాలం శ్రీను, అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ. వాణిసాంబశివరావు,ప్రేమసింగ్, జిల్ మల్లేష్ శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# అహిల్యాభాయి మహిళా సాధికారతకు దర్పణం..!

బిజెపి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజు లు..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి:** బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు లిపుణ్యశ్లోక, రాజమాత, మహారాణి ఆహిల్యాబాయి హోల్కర్ 300 వ జన్మ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన జిల్లా కార్యశాల నిర్వహించారు. అనంతరం అహల్యాబాయి హోల్కర్ జీవిత చరిత్ర పై రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ మాట్లాడుతూ. అహిల్యాదేవి శకం మహిళాసాధికారకతకు నిలువెత్తు దర్పణంగా నిలిచిందని, వరకట్నం, సతీసహగమనం వంటి దురాచారాలను నిషేధించిందనీ అన్నారు. మహిళలకు విద్య, వితంతు మహిళలకు భర్త ఆస్తి పై హక్కు, పునర్వివాహం చేసుకునే అవకాశం, బాల్య వివాహాల పట్ల ఆంక్షలు, సంతానం లేని వితంతువుల ఆస్తుల జప్తు విధానం రద్దు, మహిళా సైనిక దళాల నిర్మాణం ఇలా సాహసోపేత నిర్ణయాలు ఎన్నో తీసుకుందనీ అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ. అహిల్యాబాయి పరిపాలనా వ్యవస్థలో అవినీతికి తావు ఉండేది కాదనీ, న్యాయపాలనకు ప్రతీకగా అందరి పట్ల సమభావంతో రాణి అహిల్య వ్యవహరించేదనీ, ప్రజలకు ఉపాధి కల్పించేందుకు వస్త్ర పరిశ్రమను నెలకొల్పిందనీ





అన్నారు. బిల్లులు, గోండులను వ్యవసాయం వైపు మళ్లించిధనిఅన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్, శంకరాచార్యులలో ఉన్న విశాల దృష్టి, ఆర్యచాణక్యుని పాలనా, దౌత్యనీతులు, సమర్ధ రామదాసు, సంత్ జ్ఞానేశ్వర్ దివ్యత్వాల మేలుకలయికే రాణి అహిల్యాబాయి అని అన్నారు. ప్రజా సమస్యల పట్ల సానుభూతి, అవగాహన ఉన్న ఒక కరుణాత్మకమైన నాయకత్వం ఎంత సాధించగలదో అనడానికి అహిల్య ఒక ఉదాహరణ కనుకనే ఆమెను లోకమాత, సాధ్వి, పుణ్యశ్లోక, మాతృశ్రీ వంటి బిరుదులతో ప్రజలు ఆప్యాయంగా, గౌరవంగా పిలిచారనీ అన్నారు. అనంతరం కామారెడ్డి పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయం వరకు ర్యాలీగా వెళ్లి గుడిలో హారతి అహిల్యాబాయి జయంతి సందర్భంగా హారతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, అసెంబ్లీ కన్వీనర్లు లక్ష్మారెడ్డి, లింగారావు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు వీపుల్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అనిత, నాయకులు హారిక, బాలమణి, సురేష్, రాజగోపాల్, రంజిత్, సంతోష్, నరేష్,, రవీందర్,, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పసగడుగుల బాబురావు మాస్టారి పదవి విరమణ సన్మాన మహోత్సవంలో పాల్గొన్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ









**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 31 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం మామిడాడ గ్రామానికి చెందిన పసగడుగుల బాబురావు మాస్టారు విరమణ సన్మాన మహోత్సవం మామిడాడ గ్రామంలో ఘనంగా జరిగింది. జిల్లా యుటిఎఫ్ నాయకులు పడాల వీర వెంకట సత్యనారాయణ (పి వీ మాస్టర్) అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు నెంబర్ జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై పదవీ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయులు బాబురావు దంపతులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఎంతోమంది విద్యార్థులను డాక్టర్ల గాను, ఇంజనీర్లుగాను, లాయర్లుగాను కీర్తిని ఘనత బాబురావు మాస్టర్ కి చెందుతుందని ఏలేశ్వరం మండలం తిరుమలి ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పదవి విరమణ చేసిన బాబురావు మాస్టారుకుటుంబానికి మా కుటుంబానికి తరతరాలుగా అవినాభావ సంబంధం ఉందని వీరి తండ్రి అప్పారావు నాకు చిన్ననాటి నుంచి అనేక విషయ పరిజ్ఞానాన్ని అందించారని అదేవిధంగా బాబురావుకి నాకు ఈ 30 ఏళ్ల అనుబంధం ఎప్పుడు ఏది కోరుకోలేదని తెలియజేశారు. పదవీ విరమణ అనంతరం వారి నాన్నగారి ఏర్పాటు చేసిన ఆశ్రమాన్ని మరింత అభివృద్ధి చేసి దీనజనులకు సేవలందించాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయ మిత్రులు, బంధువులు, స్నేహితులు, సన్నిహితులు బాబురావు మాస్టార్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జగ్గంపేట, ఏలేశ్వరం ఎంఈఓ లు ఆర్ స్వామి, ఏ అబ్బాయి, తిరుమలి సర్పంచ్ సూతి వీరప్రసాద్, తిరుమాలి గ్రామ పెద్దలు సూతి బూ రయ్య, మామిడాడ ఎంపీటీసీ వేగి రామకృష్ణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు తోలేటి సూర్యనారాయణ, కో న బాబురావు మల్లి శాల, ఏలేశ్వరం యుటిఎఫ్ నాయకులు జె సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

గుండె ఆపరేషన్ నిమిత్తమై

# సకాలంలో ఏ పాజిటివ్ రక్తం అందజేత

హైదరాబాద్ కు వెళ్లి సకాలంలో రక్తాన్ని అందజేయడం అభినందనీయం..

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 31 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన సువర్ణ (56) గుండె ఆపరేషన్ నిమిత్తమై హైదరాబాద్ లోని ప్రైవేట్ వైద్యశాలలో ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్తం మూడు రోజుల నుండి ప్రయత్నించిన దొరకకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో సింగరాయపల్లి గ్రామానికి చెందిన అనిల్ సహకారంతో ఏ పాజిటివ్ రక్తాన్ని హైదరాబాద్ కు వెళ్లి అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా తల సేమియా వ్యాధి చిన్నారులు,గుండె ఆపరేషన్లు మరియు వివిధ చికిత్సల నిమిత్తమై హైదరాబాద్ మరియు ఇతర ప్రాంతాల్లో చికిత్స కోసం వెళ్ళినప్పుడు వారికి కావాల్సిన రక్తం దొరకకపోవడంతో వారి కుటుంబ సభ్యులు సంప్రదించడం జరుగుతుందని,వారికి కావలసిన రక్తాన్ని అందజేయడం కోసం ఎల్లవేళలా ప్రయత్నం చేయడం జరుగుతుందని,రక్తదాతల సహకారంతో సకాలంలో రక్తాన్ని అందిస్తున్నామని అన్నారు.రక్తదానానికి ముందుకు వచ్చిన అనిల్ కు అభినందనలు తెలియజేశారు.

# డిగ్రీ రెండవ విడత అడ్మిషన్లు ప్రారంభం

రిజిస్ట్రేషన్ లో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వండి

డిగ్రీ కొత్త కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

అందుబాటులో బీఏ,బీకాం బిఎఫ్ఎస్ఐ, టాక్సేషన్, కంప్యూటర్స్,బీఎస్సీ లైఫ్ సైన్సెస్,ఫిజికల్ సైన్సెస్ కోర్సులు

జూన్ 8వ తేదీ వరకు అవకాశం: ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్




**బెల్లంపల్లి మే 31 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండవ విడత డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.అన్ని హంగులతో కొనసాగుతున్న బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుత 2025-26 విద్యా సంవత్సరంలో నూతన కోర్సులు ప్రారంభమయ్యాయని,వాటిని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని కోరారు.దోస్త్ వెబ్సైట్ ద్వారా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లను అందజేస్తున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.ఇప్పటికే మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియ పూర్తికాగా..రెండవ విడత అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని...ఈనెల 8వ తేదీ వరకు కొనసాగుతుందని..ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.కళాశాలలో బిఏ,బీకాం సీఏ,బీఎస్సీ లైఫ్ సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్ కోర్సులతో పాటు ఈ ఏడాది కొత్తగా బీకాం"బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ ఇన్సూరెన్స్",బీకాం టాక్సేషన్ అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్,వైస్ ప్రిన్సిపాల్, దోస్త్ కోఆర్డినేటర్ మేడ తిరుపతి తెలిపారు.డిగ్రీ అడ్మిషన్ దోస్తు సందేహాలకు 9959269975 ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ ని సంప్రదించాలని తెలిపారు...

భూభారతి ని చట్ట ప్రకారంగా,

# పారదర్శకంగా నిర్వహించాలి

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్..






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 31 (అఖండ భూమి న్యూస్):** ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి కార్యక్రమాన్ని చట్ట ప్రకారంగా, పారదర్శకంగా, సానుకూలంగా నిర్వహించాలని జిల్లా కలెక్టంఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్ లు, సీనియర్ అసిస్టెంట్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లు తో భూ భారతి చట్టం ప్రకారంగా భూ సమస్యలు పరిష్కరించడానికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద మన జిల్లాలోని లింగంపేట్ మండలంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. వచ్చే జూన్ 3 నుండి 20 వ తేదీ వరకు అన్ని మండలాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి సదస్సుల నిర్వహణపై గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఒకరోజు ముందుగానే దరఖాస్తు ఫారాలను గ్రామాల్లో పంపిణీ చేయాలని తెలిపారు. సానుకూల పద్ధతిలో దరఖాస్తులను పరిశీలించాలని, క్షేత్ర పర్యటనలు చేయాలని అన్నారు. అంతకు ముందు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టం పై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, కామారెడ్డి ఆర్డీఓ వీణ, తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వచ్చే సోమవారం ప్రజావాణి వాయిదా..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 31 (అఖండ భూమి న్యూస్):** వచ్చే సోమవారం నాటి ప్రజావాణి వాయిదా వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా జూన్ 2 నాటి (సోమవారం) ప్రజావాణి వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా దరఖాస్తులు సమర్పించ దలచిన వారు కలెక్టరేట్ లోని రూమ్ నెంబర్ 25 లో సమర్పించవచ్చని తెలిపారు. జూన్ 9 జరిగే ప్రజావాణి కార్యక్రమాలు యధావిధిగా కొనసాగుతాయని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా జరిగిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి విగ్రహప్రతిష్ట,అన్న సమారాధన.



**ఆలమూరు, మే 31 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలంలోని చొప్పెల్ల గ్రామ దేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట,సువర్ణ, యంత్ర, బింబ, సింహవాహన, పోతురాజు, బలిపీఠం, శిఖర ప్రతిష్ట మహోత్సవాలు శనివారం ఉదయం అత్యంత ఘనంగా జరిగినది. ఇందు కోసం శైవాగమ రాజహంస, రత్న బిరుదాంకితులు బ్రహ్మశ్రీ కాళ్ళకూరి కాశీ శేఖర్ బాబు ఆధ్వర్యంలో ప్రతిష్టాచార్య బ్రహ్మశ్రీ కాళ్ళకూరి రవితేజ శర్మ బ్రహ్మత్వంలో ఇతర శైవాగమ పండితులచే ఈ విగ్రహ ప్రతిష్ట కోసం విశేష పూజలు చేసారు.సుమారు కోటి ఇరవై ఐదు లక్షల రూపాయల అంచనా వ్యయంతో దాతలు ఇచ్చిన విరాళాలతో అత్యంత వైభవంగా ఘనంగా అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం జరిగినది.2023 డిసెంబర్ 25 న శంకుస్థాపన చేసి అత్యంత వేగంగా ఎంతో సుందరంగా చుట్టుపక్కల గ్రామాల్లో ఎక్కడలేని విధంగా అత్యంత భారీ ఆలయాన్ని నిర్మించడం గొప్ప విశేషం.విగ్రహప్రతిష్ట అనంతరం వేలాదిగా భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.అలాగే అన్న సమారాధన కూడా ఎంతో ఘనంగా జరిగినది.ఈ అన్న సమారాధనకు చొప్పెల్ల గ్రామస్థులు,చుట్టు పక్కల గ్రామస్థులు సుమారు 25 వేల మందికి పైగా విచ్చేసి అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.అన్ని ఏర్పాట్లను ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు చక్కగా చేసారు.ఈ కార్యక్రమాలకు యువకులు,గ్రామస్థులు సహకరించారు.శనివారం రాత్రి అంగరంగ వైభవంగా జాతర,పలు సాంస్కృతిక కార్యక్రమాలు భారీ ఎత్తున ఏర్పాటు చేసారు.అలాగే కళ్ళు మిరుమిట్లు గొలిపే బాణా సంచా కాల్పుల కార్యక్రమం కూడా ఉందని కమిటీ వారు తెలిపారు.



## నిత్య యోగా తో ఆరోగ్యం మానసిక ప్రశాంతత

ఐసీడీఎస్ పి ఓ విజయకుమారి.




**కొయ్యూరు అల్లూరి జిల్లా మే 31 (అఖండ భూమి న్యూస్):** నిత్యం యోగా అలవర్చుకోవటం ద్వారా ఆరోగ్యం కలగటమే కాక మానసిక ప్రశాంతత లభిస్తుందని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి విజయకుమారి అన్నారు. కొయ్యూరు మండల కేంద్రంలో శనివారం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద కిశోరి వికాసం 9వ షెడ్యూల్ లో భాగంగా బాలికలకు, అంగన్వాడీ సుపర్విజర్స్, కార్యకర్తలతో యోగా నిర్వహించారు. ఈ సందర్భంగా పి వో మాట్లాడుతూ యోగంధ్ర నిర్వహణ లో భాగంగా జూన్ 21 వరకు మండల పరిదిలో అన్నీ సెంటర్ల లో పిల్లలు, బాలికలతో యోగా నిర్వహించనున్నట్టు తెలిపారు. కిశోర్ వికాసం నిర్వహణ లో భాగంగా బాలికలకు చదువు, ఆటలు ఆటపాటలతో పాటు కెరీర్ గైడెన్స్ పట్ల వివరించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సుపర్వైజర్లు సునీతా, మహాలక్ష్మీ, ఎం ఎస్ కె భవానీ తదితరులు పాల్గొన్నట్లు పి ఓ విజయకుమారి తెలిపారు.

## సున్నిపెంట ప్రభుత్వ హాస్పటలు ఆకస్మిక తనకిచేసిన ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ శ్రీశైలం బుడ్డా ఎమ్మెల్యే, రాజశేఖర్ రెడ్డి








**సున్నిపెంట మే 31 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం ప్రాజెక్టు సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆకస్మికంగా వైద్యశాలను పరిశీలించారు శ్రీశైలం ప్రాజెక్టు ప్రభుత్వ వైద్యశాలలో సిబ్బంది కొరత ఉందని మంత్రి సత్యకుమార్ దృష్టికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి తీసుకెళ్లారు శ్రీశైలానికి సమీపంలోనే ప్రభుత్వ వైద్యశాల ఉండటంతో ఘాట్ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసరంగా వైద్యశాల ఉపయోగపడుతుందని వివరించారు అనారోగ్యంతో బాధపడుతూ వైద్యశాలలో ఇన్ పెసెంట్లుగా చికిత్స పొందుతున్నవారితో వారి సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు వైద్యశాలలోని సమస్యలు ఏమైన ఉన్నాయాంటూ డాక్టర్లతో కొంతసేపు చర్చించారు రోగులకు సకాలంలో మెడిషిన్ వైద్య సదుపాయం అందుతుందా లేదా అని ఆరా తీశారు ప్రాజెక్టు వైద్యశాలకు ప్రత్యేకంగా ఒక అంబులెన్స్ ఏర్పాటు చేయాలని స్దానికుల తరుపున ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి మంత్రిని కోరారు వీలైనంత త్వరగా వైద్యశాలకు సిబ్బంది కొరత లేకుండా చూస్తామని అలాగే ఒక అంబులెన్స్ సదుపాయం కూడ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ హామి ఇచ్చారు శ్రీశైలం ప్రాజెక్టు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సకాలంలో వైద్యం అందించేందుకు డాక్టర్లు అందుబాటులో ఉండాలని వైద్యులకు మంత్రి సత్యకుమార్ తగు సూచనలు సలాహాలిచ్చారు

## శ్రీశైలం క్షేత్ర పరిధిలో మేకల బండ చెంచు గిరిజన కాలనీలో కలెక్టర్ రాజకుమారి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ








**శ్రీశైలం మే 31 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలంలోని మేకలబండ చెంచు గిరిజన కాలనీలో ప్రభుత్వ ఎన్టీఆర్ భరోసా ఫింఛన్లను జిల్లా కలెక్టర్ రాజకుమారి,శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి,జేసీ పంపిణీ చేశారు రేపు ఆదివారం కావడంతో సెలవు కారణంగా ఒకరోజు ముందుగా నేడే పింఛన్ల పంపిణీ చేపట్టారు పింఛన్ లబ్ధిదారుల ఇంటి వద్దకు స్వయంగా వెళ్ళి పింఛన్లను లబ్ధిదారులకు కలెక్టర్ రాజకుమారి,శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అందజేశారు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పింఛన్ల పంపిణికి స్వయంగా రావడంతో స్థానికంగా ఉన్న ప్రజలకు చిన్న చిన్న సమస్యతో తమ పింఛన్లు రాకపోతే వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వాటిని త్వరలోనే చేయిస్తానని పింఛన్లకు ఇబ్బందులు లేకుండా చూస్తానని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి భరోసా ఇచ్చారు..

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనతో మెలగాలి

వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు




**శంఖవరం మే 31 (అఖండ భూమి న్యూస్):** సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. శంకవరం మండలం అచ్చంపేట గ్రామంలో ధ్వజస్తంభం, కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో తుని నియోజకవర్గ వైసిపి నాయకులు యనమల కృష్ణుడు, వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం యనమల కృష్ణుడు, గిరిబాబు మాట్లాడుతూ గ్రామాల్లో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రామస్తులను, ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. గ్రామంలో శంకవరం మండలానికి చెందిన వైసిపి నాయకులు గిరిబాబు ను కలిశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గౌతు స్వామి, గ్రామ సర్పంచ్ బొట్టా చైతన్య, జడ్పిటిసి ఈగల అప్పారావు, నరాల శ్రీను, రామిశెట్టి ఏసుబాబు, సకురు గుర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల క్షేత్ర పరిధిలో అహిల్యాబాయ్ జయంతి వేడుక నిర్వహించిన ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్












**శ్రీశైలం మే 31 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా అహిల్యా భాయి హెరీల్కర్ 300 జయంతి వేడుక నిర్వహించారు శ్రీశైలం క్షేత్రంలోని మల్లికార్జున కళ్యాణ మండపంలో ప్రత్యేక జయంతి కార్యక్రమం జరిపారు అహిల్యా భాయి హెరీల్కర్ దేశంలోని పలు పుణ్యక్షేత్రాలైన కాశి,హరిద్వార్,కేదార్నాథ్,బద్రీనాథ్,ఋషికేష్,శ్రీశైలం,పూరి,రామేశ్వరం,ఓంకారేశ్వరం,మహాబలేశ్వర్, ఉడిపి,గోకర్ణ,కాట్మండు,నాసిక్, శ్రీనగర్ మొదలగు పుణ్యక్షేత్రాలు పునరుద్ధరణకి పూనుకున్న మహా గొప్ప పవిత్రమూర్తి అహిల్యా భాయి హెూల్కర్ పుణ్య శ్లోక నిర్వహించారు అహిల్యా భాయి హెరీల్కర్ జయంతి వేడుకలో ముఖ్య అతిథులుగా ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,తెలంగాణ బీజేపీ నాయకురాలు కొంపల్లి మాధవి లత,శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి,నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు జయంతి వేడుకలో ముందుగా అహిల్యా భాయి హెరీల్కర్ చిత్రపటానికి పూలమాలతో సత్కరించి జ్యోతి ప్రజ్వల వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం జయంతి వేడుకకు విచ్చేసిన ప్రముఖులు అహిల్యా భాయి హెరీల్కర్ గొప్పతనాన్ని స్మరించుకున్నారు...... అనంతరం తెలంగాణ బీజేపీ నాయకురాలు కొంపల్లి మాధవి లత మాట్లాడుతూ అహిల్యా భాయి హెరీల్కర్ గొప్పతనాన్ని ధైర్య సాహసాలని తెలియజేస్తూ ప్రజలందరూ హిందుత్వం కోసం పాటుపడాలని మహిళలు ఎందులోను రాజీ పడకుండా జీవించాలన్నారు జయంతి వేడుకలో ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ అహిల్యా భాయి హెరీల్కర్ గొప్పతనాన్ని కొనియాడారు అప్పట్లో ఒక మహిళ ఎంతో గొప్పగా బ్రతికరో తెలుస్తోందని మహిళలు ఎక్కడ భయపడకుండా ముందుకు సాగాలని అలానే మహిళల ఆత్మ గౌరవం కోసం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోదీ మరుగుదొడ్లు నిర్మించారన్నారు ప్రస్తుతం యెగాంద్రలో భాగంగా మరికొంత మనసు పెట్టి యోగ పై ప్రత్యేక ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు చివరిగా అహిల్యా భాయి హెరీల్కర్ గురించి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇంత గొప్ప మనిషి గురించి మాట్లాడం అంటే అప్పట్లో అహిల్యా భాయి హెరీల్కర్ చేసిన గొప్పతనమేనని మహిళలు అన్ని ముందుండేలా అప్పట్లోనే తెలిసే విధంగా ఎన్నో ఆలయాలకు పునరుద్ధరణ చేసిన గొప్ప వ్యక్తురాలి గురించి మాట్లాడడం జయంతి ఉత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని మహిళలందరూ ఎంతో గొప్ప పవిత్రమూర్తి అహిల్యా భాయి హెరీల్కర్ స్ఫూర్తిగా తీసుకోవాలని మహిళలకు తెలియజేసారు....

# టీ ఇచ్చి.. ఆపై పింఛను అందించి





### పింఛను లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరించిన హెూం మంత్రి అనిత

### లబ్ధిదారుల యోగక్షేమాలు తెలుసుకుంటూ పింఛన్ల పంపిణీ

**నక్కపల్లి, మే 31 (అఖండ భూమి న్యూస్):** పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి మండలం ఉద్ధండపురం గ్రామంలో హెూం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తరువాత గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. గ్రామస్థులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవలే ఆపరేషన్ చేయించుకున్న టిడిపి కార్యకర్త ఆవాల నాగేశ్వరరావును పరామర్శించారు. అనంతరం గోవింద్ ఇంటికి వెళ్లిన మంత్రి అనిత.. స్వయంగా టీ కాచి, ఆయన కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా, రెండో విడత ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ ప్రజలు పెట్టిన భిక్షతోనే నేను ప్రజలకు సేవ చేస్తున్నాను అని అన్నారు. రేపు ఆదివారం సెలవు కావడంతో, ఫించన్‌లను ఒకరోజు ముందుగానే పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పాయకరావుపేట పట్టణంలో అన్నా క్యాంటీన్‌కి శంకుస్థాపన చేయడం జరిగిందని, త్వరలో నక్కపల్లి ప్రభుత్వ హాస్పటల్ వద్ద కూడా అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. జూన్ నెల నుంచి తల్లికి వందనం పథకం అమలులోకి వస్తుందని, మహిళలకు ఉచిత బస్సు పథకం ఆగస్టు 15 నాటికి ప్రారంభం కానుందని చెప్పారు. తాగునీటి, సాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు లక్ష ఉద్యోగావకాశాలు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టాల్లో ఉన్నా, ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. ఉద్ధండపురం జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సీసీ కెమెరాలు, స్టాఫ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను హెూం మంత్రి అనిత ఆదేశించారు.

# శ్రీశైల మహా క్షేత్రంలో యోగా డే ఘనంగా నిర్వహించిన కలెక్టర్ రాజకుమారి









**శ్రీశైలం మే 31 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల మహా క్షేత్రంలో,, యోగాడే సందర్భంగా ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగ తలపెట్టిన యోగాంధ్రలో భాగంగా శ్రీశైలం దేవస్థానం ఆధ్వర్యంలో ఘనంగా యోగ కార్యక్రమం నిర్వహించారు ఆలయ గంగాధర మండపం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి కలెక్టర్ రాజకుమారి ఈఓ శ్రీనివాసరావుచే అర్చకస్వాములు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు అనంతరం యోగా కార్యక్రమాన్ని యోగ గురువు సుబ్రహ్మణ్యం ఆసనాలతో ప్రారంభించారు యోగా ఆసనాలలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి కలెక్టర్ రాజకుమారి జెసి విష్ణు చరణ్ ఈఓ శ్రీనివాసరావు ఉద్యోగులు జిల్లా యంత్రాంగం పాల్గొని వివిధ రకాల ఆసనాలు వేశారు సుమారు వేయి మంది స్థానికులు, భక్తులు, దేవస్థానం ఉద్యోగులు యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు యోగా వలన వచ్చే ప్రయోజనాలు వివరిస్తూ అందరితో వివిధ యోగాసనాలు వేస్తూ సుమారు 2 గంటల పాటు యోగాసనాలు వేయించారు యోగా ముగిసిన అనంతరం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ యోగా కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని మన జిల్లాలో కూడా సుమారు ఐదు క్షేత్రాలలో యోగపై అవగాహన కల్పించి జిల్లా మొత్తంలో సుమారు 8 లక్షల మందికి యోగ నేర్పించి జూన్ 21న యోగ డే సందర్భంగా యోగాసనాలు,యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తామని యోగా చేయడం మంచి అలవటాని యోగ వల్ల ఆరోగ్యపరంగా బాగుంటుందని అందరూ యోగ చేయడం వల్ల ఆయువు కూడా పెరుగుతుందని యోగపై ఎమ్మెల్యే కు ఉన్న అనుభవాలను పంచుకున్నారు యోగాంధ్రకు త్వరగా ఏర్పాట్లు పూర్తిచేసి విజయవంతం చేసినందుకు శ్రీశైల ఆలయ ఈవో శ్రీనివాసరావుకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.....

# వైకొత్తపల్లిలో చురుగ్గా ఉపాధి హామీ పనులు

## .కూలీలకు మార్గదర్శకత్వం చేసిన టెక్నీకల్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి



**యర్రగొండపాలెం మే 31 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పంచాయతీ పరిధిలోని వైకొత్తపల్లి గ్రామం శనివారం ఉపాధి హామీ పనులతో బిజీగా కనిపించింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్వహిస్తున్న పనులను టెక్నికల్ అసిస్టెంట్ కే. శ్రీనివాసరెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. గ్రామస్థులతో కలిసి పనులు నిర్వహించే ప్రాంతానికి వచ్చి వారు చేస్తున్న పనులను సమీక్షించారు. కూలీలతో ముఖాముఖీ చర్చలు జరిపి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి కూలీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేయాలని పని చేసిన గంటలు సరిగ్గా నమోదు చేయించుకోవాలని అన్నారు. నాణ్యతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలనీ, ప్రతి పనిని శ్రద్ధగా చేయాలని స్పష్టం చేశారు. ఉపాధి హామీ కూలీలు తమ హక్కులను పూర్తిగా తెలుసుకోవాలని, ప్రభుత్వంగా అందిస్తున్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.

**బీమా సౌకర్యం %-% భద్రతకు బలమైన పునాది**

కూలీల భద్రత గురించి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ బీమా పాలసీ తీసుకోవాలని శ్రీనివాసరెడ్డి సూచించారు. "బీమా ఉండటం వలన కేవలం వ్యక్తికే కాదు, కుటుంబానికి కూడా ఆర్థిక భద్రత లభిస్తుంది. అనూహ్య ఘటనల సమయంలో ఇది పెద్ద దిక్కుగా నిలుస్తుంది," అని తెలిపారు. ఉపాధి కూలీలు ఈ అవకాశాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రజల జీవితాల్లో భద్రత కల్పించడంలో బీమా ఓ కీలక హంపుగా నిలుస్తుందన్నారు.పనుల నిర్వహణ పద్ధతులపై కూడా కూలీలకు దిశానిర్దేశం చేశారు శ్రీనివాసరెడ్డి. పనుల స్థలంలో వృధా సమయం లేకుండా, సమర్థవంతంగా పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనుల ప్రణాళిక, విధానం, నాణ్యతా ప్రమాణాలపై అవగాహన కల్పిస్తూ కూలీలకు ప్రామాణిక సూచనలు ఇచ్చారు. అలాగే, ఎటువంటి సమస్యలు ఎదురైనా సంబంధిత అధికారులతో సంప్రదించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఇచ్చిన సూచనలు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. "ఇలాంటి చొరవలతో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. గ్రామీణ యువత పనిలోకి అడుగు పెడుతున్నారు. ఇది గ్రామ అభివృద్ధికి దోహదం చేస్తోంది," అని వారు పేర్కొన్నారు. ఎన్ఆర్ఈజిఏస్ పథకం గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించడమే కాకుండా, గ్రామ స్థాయిలో భౌతిక వనరుల అభివృద్ధికి సహకరిస్తోంది. ఈ పథకం ద్వారా పేద కుటుంబాలకు మద్దతు, భద్రత, ఆర్థిక నిలకడ లభిస్తున్నాయి. వైకొత్తపల్లి వంటి గ్రామాల్లో ఈ పథకం పట్ల కూలీలలో పెరుగుతున్న చైతన్యం గమనార్హం. అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు సజావుగా కొనసాగుతుండటంతో గ్రామీణ అభివృద్ధికి ఇది శక్తివంతమైన దిశగా పయనమవుతోంది. ఈ విధంగా వైకొత్తపల్లిలో సాగిన ఉపాధి పనులు కూలీలను ఉత్సాహపరిచే విధంగా, అవగాహన పెంచే విధంగా సాగాయి. టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి సూచనలు స్థానికులకు మార్గదర్శిగా నిలిచాయి.

# ప్రజల సంతోషాన్ని జగన్, ఆయన పార్టీ తట్టుకోలేకపోతున్నాయి : మాజీమంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట మే 31 (అఖండ భూమి న్యూస్):** విధ్వంసం జగన్ ఇంటిపేరు అయితే, బ్రదర్ ఆఫ్ గోబెల్స్, కింగ్ ఆఫ్ లైస్.. ఫ్రాడ్స్ ఇన్ ఎక్స్పర్ట్ అనేవి ఆయన ముద్దుపేర్లు. రాష్ట్రాభివృద్ధిని ప్రజల సంతోషాన్నిఏమాత్రం జీర్ణించుకోలేని స్థితిలో జగన్ ఉన్నాడు.. అబద్ధాలు, అసత్యాల పునాదులపై ఏర్పడి అవినీతిలో బతికే పార్టీ వైసీపీ. అటువంటి పార్టీనాయకుల నోటివెంట నిజాలు వస్తాయనుకోవడం అత్యాశే.

**ప్రతిఅంశంపైనా దుష్ప్రచారమేనా?**

విషప్రచారంపై పూర్తి పేటెంట్ రైట్స్ తనకు.. తన పార్టీకే ఉన్నాయని జగన్ నిరూపిస్తున్నారు. పింఛన్ల పంపిణీ సహా... రాజధానిలో వర్షపు నీరు చేరిందని.. తిరుమలలో భక్తులకు సౌకర్యాలు లేవని.. మహానాడు ఫ్లాప్ అయిందని. పదోతరగతి మూల్యాంకనంలో తప్పులని... ఇలా జరగనవి జరిగినట్టు పనిగట్టుకొని మరీ విషప్రచారం చేయడం వైసీపీనేతలకే సాధ్యమైంది. రాష్ట్రవ్యాప్తంగా తెల్లవారుజాము నుంచే కోలాహలంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ప్రారంభమైంది.. వృద్ధులు.. దివ్యాంగులు సహా పింఛన్లు తీసుకుంటున్న ప్రతి ఒక్కరి ముఖాల్లో వెలుగులు. చీకట్లో బతకడం అలవాటైన వైసీపీ నేతలు ఆ వెలుగులు తట్టుకోలేక నోటికి పనిచెప్పారు. వైసీపీ సానుభూతిపరుల పింఛన్లు తొలగించారు.. సకాంలో పింఛన్లు ఇవ్వలేని ప్రభుత్వమంటూ పలురకాలుగా విషప్రచారం మొదలెట్టారు. అనర్హులకు పింఛన్లు ఇచ్చిన జగన్ ప్రభుత్వాన్ని కూటమిప్రభుత్వం సమర్థించాలన్నదే వైసీపీనేతల ఆలోచనా? మరోపక్క రాజధాని ప్రాంతంలో వర్షపు నీరు చేరిందని మరికొందరు.. తిరుమలలో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని టీటీడీ సరైన సౌకర్యాలుకల్పించలేదని ఇంకొందరి చెడ్డ ప్రచారం. పదో తరగతి పరీక్షలు రాసిన చిన్నారుల మనసుల్ని కూడా కలుషితం చేయడానికి వైసీపీ నేతలు వెనుకాడటం లేదు. ప్రశ్న పత్రాల దిద్దుబాటులో జరిగిన తప్పుల్ని సరిచేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని మంత్రి లోకేశ్ సంబంధిత అధికారుల్ని ఆదేశించినా వైసీపీనేతలు తృప్తిపడటం లేదు. ప్రతి అంశాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటూ, ఏదో ఒకరకంగా దుమ్మెత్తిపోయందే జగన్ కు, ఆయన పార్టీ నేతలకు పూటగడవదని, అలా చేయకుంటే తిండీనీరు కూడా వారికి రుచించవని అర్థమవుతోంది. ప్రతీది వైసీపీకి ప్రచారవస్తువే. ప్రజలు.. రాష్ట్రం.. పరిశ్రమలు.. కులం.. మతం... ఇలా. ఆఖరికి దేవుళ్లను కూడా తమ నీతిమాలిన ప్రచారానికి వాడుకోవడం జగన్ ఆయన బృందానికే చెల్లింది.

**విషబీజాలు నాటనిదే వైసీపీ నేతలకు నిద్రపట్టదు...**

వేసవి సెలవుల దృష్ట్యా పవిత్రమైన తిరుమలకు భక్తుల తాకిడి అధికంగా ఉంటే, అక్కడ వసతులు లేవని భక్తులు ఇబ్బంది పడుతున్నారన్నది వైసీపీనేతల వాదన. లక్షలాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టీటీడీ యంత్రాంగం పక్కా ప్రణాళికతో చేపట్టే చర్యలు, చేస్తున్నపనులేవీ వైసీపీనేతలకు వారి తోక మీడియాకు కనిపించకపోవడాన్ని ఏమనాలి? గతంలోనూ గోశాలలో గోవులు చనిపోయాయని దుష్ప్రచారం చేసిన వైసీపీనేతలు. తాము అనుకున్నవిధంగా ప్రజలు నమ్మడం లేదని దాన్ని విడిచిపెట్టారు. ఇప్పుడు దర్శన ఏర్పాట్లపై... భక్తుల సౌకర్యాలపై బురదజల్లడం మొదలు పెట్టారు. నిత్యం ఏదో ఒక అంశంపై చిలువలు పలువలుగా ప్రచారం చేసి, ప్రజల్ని ఆందోళనకు గురిచేయందే, వారి మనసుల్లో విషబీజాలు నాటందే వైసీపీ నేతలకు నిద్రపట్టదని అర్థమవుతోంది. వైసీపీ నాయకత్వం.. ఆ పార్టీ నేతలు చౌకరబారు విమర్శలు.... కుటిల రాజకీయాలతోనే మనుగడ సాగిద్దామనుకుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరు. 151 నుంచి 11కు వచ్చినా మా పద్ధతి మారదు..మా పంథా ఇలానే ఉంటుంది అంటే .. వారు.. వారి పార్టీ చివరకు ఒకటికో, రెంటికో పరిమితమై క్రమంగా రాష్ట్ర రాజకీయపటం నుంచి కనుమరగవడం ఖాయం." అని ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# అవినీతిపై దద్దరిల్లిన మున్సిపాలిటి

## 34లక్షల అవినీతిలో నాటి మంత్రి, మంత్రి మరిది ,చైర్మన్ పాత్ర

## ఏ పాపం తెలియని 15 మంది ఉద్యోగులు బలి అయ్యారు. బేరింగ్ మౌలాలి, కోట నాయక్,గంగా శ్రీనివాసరావు

## దేవుడి సాక్షిగా తాను ఏ తప్పు చేయలేదని చైర్మన్ రఫాని వివరణ











**చిలకలూరిపేట మే 31 (అఖండ భూమి న్యూస్):** మున్సిపాలిటి పరిధిలో జరిగిన రూ. 34 లక్షల అవినీతి, మున్సిపల్ ఉద్యోగులపై చర్యలు, చైర్మన్ భావోద్వేగ ప్రసంగం కౌన్సిల్ సభ్యుల ఆరోపణల నడుమ శనివారం నిర్వహించిన మున్సిపల్ సమావేశం ఆద్యాంతం నాటకీయంగా కొసాగింది. మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన పురపాలక సంఘ సాధారణ సమావేశం నిర్వహించారు.

**అవినీతిపై తీవ్ర వాగ్వాదం...**

మున్సిపాలిటిలో జరిగిన అవినీతిలో నాటి మంత్రి విడదల రజిని, ఆమె మరిది విడదల రజిని చైర్మన్ షేక్ రఫాని ప్రమేయం ఉందని పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి ఆరోపణలు చేశారు. ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగి చేతివాటానికి ఏ పాపం తెలియని 15మంది పర్మినెంట్ ఉద్యోగులు బలయ్యారని ఆరోపించారు. ఈ విషయం వైసీపీకి చెందిన వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆరోపణలు పై సరైనవి కాదని.... ఉద్యోగి గంగ భవాని చేసిన అవినీతి కి మాజీ మంత్రి రజీని,గోపి కి సంబంధం లేదన్నారు. ఈ విషయంపై కౌన్సిలర్ జాలాది సుబ్బారావు కలగజేసుకుంటూ అవినీతి వెనుక వారి పాత్ర ఉన్న వాస్తవమేనని తెలిపారు. ఈ విషయంపై సమావేశంలో తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. అవినీతి జరగలేదని నిరూపిస్తే రాజీనామా చేసేందుకు సిద్ధమని కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి సవాలు విసిరారు. ఇదే విషయంపై వైసీపీ కౌన్సిలర్ కోట్యానాయక్ మాట్లాడుతూ ఈ అవినీతి చైర్మన్‌కు తెలిసే జరిగిందని, తీవ్ర ఆరోపణలకు దిగారు. బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ వార్డు కౌన్సిలర్‌గా ఉన్న తనకే అవినీతి గురించి తెలిసి గతంలో మున్సిపల్ సమావేశంలో ప్రస్తావించానని, ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తికి ఇంతటి అవినీతి జరిగిన విషయం తెలియదంటే ఎలా నమ్మాలి అని ప్రశ్నించారు. మునిసిపల్ ప్రతిపక్ష నాయకులు గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికార పక్షానికి చెందిన వారు ఏది చెప్తే అదే చేశారు తప్పితే చైర్మన్ కి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఈ విషయమై కమిషనర్ మాట్లాడుతూ 2021 మే నుండి 2023 జూన్ వరకు సుమారు 34 లక్షలు అవినీతి జరిగిందని, జమ చేయవలసిన నిధులు గంగా భవాని చేత కట్టిస్తామని, త్వరలోనే అరెస్ట్ చేయిస్తామని తెలిపారు.

**తండ్రి సన్నిధికి నీరు ఆపలేదు..**

వేలాది మంది ప్రజలు హాజరయ్యే పట్టణంలోని దైవసన్నిదికి మున్సిపాలిటీ తాగునీటి నిలుపుదల చేయడం దారుణమని , గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని కాదని నీరు ఎందుకు నిలుపుదల చేశారని వైసీపీ కౌన్సిలర్ కోట్యా నాయక్ ప్రశ్నించారు. ఇందుకు మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు సమాధానం ఇస్తూ రెండు రోజుల పాటు సాంకేతిక సమస్య తలెత్తి నీటి పట్టణంలోని పండరీపురంలో సైతం నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందని, రెండు రోజులు నీరు సరఫరా చేయలేమని చెప్పామని, దాన్ని రాజకీయం చేయడం శోచనీయమన్నారు. ఇప్పటికీ తండ్రి సన్నిదికి తాగునీరు అందజేస్తున్నామని తెలిపారు. ఈ విషయంపై కౌన్సిలర్ జలాది సుబ్బారావు కల్పించుకొని అసలు తండ్రికి సన్నిదికి మున్సిపాలిటి నుంచి ఉచితంగా నీరు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. టీడీపీ కౌన్సిలర్ గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గణపవరానికి సైతం ఆ రెండు రోజులు ట్యాంకర్లు పంపలేదని గుర్తు చేశారు.

**విలీన గ్రామాల సమస్యలు పట్టించుకోవాలి..**

మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విలీన గ్రామాలైన గణపవరం, మానుకొండ వారి పాలెం, పసుమర్రు గ్రామాలు పంచాయతీలో ఉన్నాయని అంటున్నారని, మూడు వార్డులకు మార్చి నెలలో జరిగిన బడ్జెట్ సమావేశంలో నిధులు ఎందుకు కేటాయించారని, విద్యుత్తు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు జరిగి ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ మూడు గ్రామాల అభివృద్ధి కి విడదలైన నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. చిలకలూరిపేట కు చెందిన మరుగునీరు గణపవరం గ్రామాన్ని ముంచేత్తుతుందని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ పి శ్రీ హరిబాబు మాట్లాడుతూ ప్రస్తుతం ఈ వార్డుల సమస్య కోర్టు పరిధిలో ఉంది కాబట్టి, ఆ సమస్య తేలిన తర్వాత సమస్యలు పరిష్కరిస్తామని కమిషనర్ అన్నారు. టీడీపీకి మున్సిపల్ ప్రతిపక్ష నాయకులు గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గతం నుంచి తాము మాజీ ఇంటి నిర్మాణం కోసం కాల్వలను అతిక్రమించి నిర్మాణాలు చేశారని ఆరోపిస్తున్నా.. దీనిపై స్పందించటం లేదని ప్రశ్నించారు. ఈ విషయంపై పూర్తి సర్వే నిర్వహించి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

**తాను డబ్బులు ఇస్తా.. తన పేరుతో ఆర్చ్ నిర్మించండి..**

ఎజెండాలోని 20వ అంశంపై కో ఆప్షన్ సభ్యుడు మస్తాన్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. చిలకలూరిపేట ప్రజలకు ఎన్నో సేవలు అందించిన మైలవరపు గుండయ్య పేరుతో ఆర్చి నిర్మాణం చేస్తే తనకు అభ్యంతరం లేదని, కాని వారి బంధువులు పేరుతో ఆర్చి నిర్మాణాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు కోసం మున్సిపాలిటీకి చెందిన రూ. 6.50 లక్షలు వెచ్చించటం సరికాదని, తాను డబ్బులు ఇస్తాను తన పేరుపైన కూడా ఆర్చి నిర్మిస్తారా అని ప్రశ్నించారు. ఈ అంశాన్ని తదుపరి సమావేశంలో చర్చిద్దామని చైర్మన్ రఫాని వాయిదా వేశారు.

**తానే ఏ తప్పు చేయలేదు..**

మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని బావోద్వంతో మాట్లాడారు. ఒక సందర్భంలో మీడియాపై కూడా తన అక్కసు వెళ్లగక్కారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తమని చైర్మన్ గా కొనసాగమని చెప్పారని, అవినీతిలో తన పాత్ర లేదని, కావాలనే కొంతమంది దురుద్దేశంతో ఆపాదించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వెల్లడించారు. కావాలంటే ఖురాన్‌పై ప్రమాణం చేసి నిజం చెబుతున్నానని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో కనీసం మున్సిపల్ ఆస్తులు తనఖా పెట్టిన విషయం కూడా అతనకు తెలియదని చెప్పారు. కౌన్సిల్ సభ్యులు సమావేశం ముగించాలని కోరటంతో పూర్తిగా మాట్లాడకుండానే సమావేశం ముగించారు.

# అభివృద్ధికి ప్రజలు సహకారాన్ని అందించాలి

## హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత





**నక్కపల్లి, మే 31 (అఖండ భూమి న్యూస్):** నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో భాగంగా అన్ని సదుపాయాలతో లే అవుట్ ఏర్పాటు చేస్తున్నట్లు హెూం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తో కలసి ఎపిఐఐసి, రెవిన్యూ అధికారులు, నిర్వాసిత డి ఎల్ పురం, రాజయ్యపేట, బుచ్చిరాజుపేట, చందనాడ, వేంపాడు గ్రామాల సర్పంచ్ లు, నాయకులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ జిల్లా విశాలమైన సాగరతీరం, జాతీయ రహదారి కలిగి పారిశ్రామిక అబివృద్ధికి ఎంతో అనుకూలంగా ఉందన్నారు. జిల్లాలో బల్క్ డ్రగ్, ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భూ సేకరణలో నిర్వాసితులైన ప్రజలకు బోధిగలం గ్రామం వద్ద 151 ఎకరాల విస్తీర్ణంలో అన్ని సదుపాయాలతో లేఅవుట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి అయిదు సెంట్లు స్థలం మరియు ఇల్లు కట్టుకొనుటకు తొమ్మిది లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 693 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేస్తున్నామని, 209 కోట్లతో లేఅవుట్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. లేఔట్ లో పాఠశాల,అంగన్వాడీ, కమ్యూనిటీ హాల్, ఆట స్థలం తదితర అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నిర్వాసిత గ్రామాలలో 289 మంది చదువుకున్న యువత ఉన్నట్లు గుర్తించడమైందని, వారికి ఒక్కొక్కరికి 30 వేల రూపాయలతో నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ప్రజలు అభివృద్ధికి సహకరించాలని, సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని కోరారు. నిర్వాసిత గ్రామాల సర్పంచులు, నాయకులు వారి గ్రామాలలో గల సమస్యలు తెలియజేయగా, అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. జిల్లాలో టాయ్స్ పార్కు ఏర్పాటుకు ప్రతిపాదనలు చేస్తున్నామని, దాని ద్వారా 25వేల మంది మహిళలకు ఉపాధి వస్తుందని తెలిపారు.

# ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా ఫింఛన్ పంపిణీ



**యర్రగొండపాలెం మే 31 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని లబ్దిదారులకు శనివారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టిడిపి పట్టణ అధ్యక్షుడు పెరుమాళ్ల మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ ఒకటో తేదిన ఆదివారం రావడంతో కూటమి ప్రభుత్వం ముందస్తుగానే ఈ నెల 31వ తేదీనే పింఛన్ల పంపిణీ చేపట్టింది. ఇది కూటమి ప్రభుత్వ ఆలోచనాశీలి పాలనకు నిదర్శనం అని అన్నారు. అలాగే దేశంలోనే అత్యధికంగా పింఛన్లు పెంచి ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం ముందుండి పనిచేస్తోందని, సామాన్యులకు నిజమైన భరోసా ఇస్తోందని పేర్కొన్నారు. ఇదే నిజమైన ప్రజా సంక్షేమం అంటూ ఆయన కూటమి పాలనను కొనియాడారు. పింఛన్ అందుకున్న వృద్ధులు, వికలాంగులు ఆనందం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల ఫలితంగా సామాన్య ప్రజలు ఆదరణ పొందుతున్నారని మల్లికార్జున అన్నారు. ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు చూస్తే మన సంకల్పం సఫలమైనట్లు తెలుస్తోంది అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేగినాటి శ్రీనివాస్, పువ్వాడ శ్రీనివాసరావు, పెరుమాళ్ళ మోహనరావు, ఇమ్మాడిశెట్టి ప్రసాద్, మేడం కిరణ్, చేదురి కిషోర్, షేక్ వలి, నటుకుల బాల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పౌరహక్కులపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి

## ..జిల్లా ఎస్పీ రత్న.




**మడకశిర, మే 31 (అఖండ భూమి న్యూస్):** చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ రత్న అన్నారు. శనివారం మడకశిర మండలం బుల్ల సముద్రం గ్రామంలో జరిగిన సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడుతూ.. చట్టాలపై అవగాహన కలిగి ఉండటంతోపాటు సమస్యలపై స్పందించాలన్నారు.కుల దూషణలు జరుగుతున్నాయా, పీసా చట్టం అమలు జరుగుతుందా? లేదా? ఎంతమందికి చట్టంపై అవగాహన ఉంది అనే అంశాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.దిశ యాప్, అభయ హస్తం పై అవగాహన కల్పించారు. ఆపదలో ఉన్నవారికి యాస్ ఎంతగానో ఉప యోగపడుతుందన్నారు.ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ పట్టించుకోవద్దని అన్నారు. అలాగే గ్రామాల్లో ఒకరికొకరు కలిసికట్టుగా జీవనం సాగించాలని గొడవలకు, అల్లర్లకు దూరంగా ఉండాలని గ్రామస్థులకు సూచించారు. సామాజిక చైతన్యంతోనే సమాజంలో మార్పులు అన్నారు. మూఢనమ్మకాలను పాల ద్రోలాలని మడకశిర నుంచి మార్పుకు శ్రీకారం చుట్టి ప్రతి ఒక్కరు పౌర హక్కులపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ గంగమ్మ, తాసిల్దార్ కరుణాకర్, సిడిపిఓ నాగమల్లేశ్వరి, సీఐలు నాగేష్ బాబు,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బోయ బొంతిరాళ్ల పరిసరాల్లో చిరుత పులి సంచారం





**క్రిష్ణగిరి మే 31 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని బోయ బొంతిరాళ్ళ గ్రామ పరిసరాల్లో వున్న కొండ పై ప్రజలకు శనివారం చిరుత పులి కనిపించింది. గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్లు రహదారి వెంట వెళ్తుండగా కొండపై చిరుత పులి వారికి కనిపించింది. దీంతో వెంటనే వారు తమ సెల్ ఫోన్ లో చిరుత కదలికలను ఫోన్లో రికార్డ్ చేశారు. అనంతరం చిరుత పులి సంచార విషయాన్ని రైతులకు, గ్రామ ప్రజలకు, పశువుల కాపరులకు తెలియజేశారు. చిరుత పులి సంచార విషయాన్ని గ్రామ సర్పంచ్ రవి మోహన్ అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే ఫారెస్ట్ బీట్ అధికారి రామచంద్రుడు, సహాయ అధికారి కాళిదాస్ లు గ్రామానికి చేరుకొని చిరుత పులి సంచరించిన ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ చిరుత పులి కొండ ప్రాంతాల్లో సంచరిస్తూ వుందని కొద్ది రోజులపాటు ప్రజలు ఎవరు అటు వైపు వెళ్లవద్దని సూచించారు.అదేవిధంగా పొలాలకు వెళ్లే రైతులు, పశువుల కాపర్లు కొండ పరిసర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు చుట్టూ పరిసర ప్రాంతాలను గమనిస్తూ వెళ్లాలని ఒంటరిగా ఎవరు వెళ్లవద్దని ప్రజలకు పలు సూచనలు సూచించారు. గతంలో కూడా కొంతమంది ప్రజలకు గ్రామ పరిసరాల్లో రెండు మూడు దఫాలు చిరుత పులి కనిపించందని చిరుత బారిన పడి ప్రజలు ఎవరు ప్రాణాలు కోల్పోకుండా అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని గ్రామ సర్పంచ్ రవి మోహన్ అటవీ శాఖ అధికారులను కోరారు. చిరుత పులిని బంధించేందుకు పై అధికారులకు సమాచారం చేరవేస్తామని అటవీశాఖ అధికారులు తెలిపారు.

# ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియపై గణనీయమైన స్పందన



**యర్రగొండపాలెం మే 31 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ ప్రామాణికంగా కొనసాగుతుండగా యర్రగొండపాలెం మండలంలో ఈసారి బదిలీలకు గణనీయమైన స్పందన వచ్చింది. మొత్తం 189 మంది ఉపాధ్యాయులు బదిలీలకు దరఖాస్తు చేసుకున్నారని మండల విద్యాధికారి పి ఆంజనేయులు వెల్లడించారు. శనివారం ఆయన మాట్లాడుతూ వీరిలో 98 మంది యస్జీటీలు, 82 మంది స్కూల్ అసిస్టెంట్లు, 9 మంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉ న్నారని చెప్పారు. 189 మందిలో 98 మంది తప్పనిసరిగా బదిలీ కావలసిన వారు అని స్పష్టం చేశారు. ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఖ్యలో 9 మందిలో 8 మంది ఇప్పటికే ఇతర మండలాలకు బదిలీ అయ్యారని, ఇక గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుల విషయానికి వస్తే 5 మంది ఇతర మండలాలకు బదిలీ కాగా మరో 5 మంది పదోన్నతి ద్వారా యర్రగొండపాలెం మండలానికి వచ్చారని తెలిపారు. బదిలీ పొందిన ఉపాధ్యాయులు వెంటనే విధుల్లో చేరాలని సూచించారు. కొత్త పాఠశాలలకు వెళ్లే ఉపాధ్యాయులు తమ బాధ్యతలు తక్షణం స్వీకరించాలని, విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే తరగతులు పూర్తిస్థాయిలో నడవడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. స్కూల్ అసిస్టెంట్లు తమ వెబ్ ఎంపికల ప్రక్రియలో పాల్గొనవలసి ఉంటుందని తెలిపారు. అనంతరం యస్జీటీలు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందే అవకాశం ఉంటుందని, అదే సమయంలో 5వ తరగతికి బదిలీ కావాల్సిన యస్జీటీలు కూడా ఈ ప్రక్రియలో భాగమవుతారని వివరించారు.

# ప్రముఖ నటుడు, సేవావేత్త సోనూసూద్ ని కలిసిన మాజీమంత్రి ప్రత్తిపాటి

**ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవాకార్యక్రమాలు సోనూసూద్ కి వివరించి**

**చిలకలూరిపేటకు ఆహ్వానించిన ఎమ్మెల్యే**



**చిలకలూరిపేట మే 31 (అఖండ భూమి న్యూస్):** నటనతోనే కాకుండా సేవా కార్యక్రమాలతోనూ నటుడు సోనూసూద్ ప్రజల మనసుల్లో నిలిచారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం హైదరాబాద్ లోని ట్రైడెంట్ హెూటల్లో మాజీమంత్రి నటుడు సోనూసూద్ తో మర్యాదపూర్వకంగా సమావేశమై సేవా కార్యక్రమాలపై మాట్లాడారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి సోనూసూద్ కి వివరించారు. తాజాగా చిలకలూరిపేట పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వహించిన ఉచిత నేత్రవైద్య శిబిరం గురించి సోనూసూద్ కి ప్రత్తిపాటి తెలియచేశారు. వేలమందికి నేత్రవైద్యసేవలు అందించడంపై సోనూసూద్ సంతోషం వ్యక్తంచేసి, ప్రత్తిపాటిని అభినందించారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఎప్పుడు స్థాపించింది.. ఇన్నేళ్లలో ఏ రకమైన కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు ఏ విధమైన సేవలు అందించిందనే వివరాల్ని ప్రత్తిపాటి ప్రజంటేషన్ ద్వారా సోనూసూద్ కి వివరించారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవల్ని, నిర్వాహకులకు తన ప్రత్యేక అభినందనలు తెలియచేయాలని సోనూసూద్ ప్రత్తిపాటికి సూచించారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని కూడా ప్రత్తిపాటి నటుడు సోనూసూద్ కి తెలియచేశారు. వీలుచూసుకొని చిలకలూరిపేటకు రావాలన్న ప్రత్తిపాటి విజ్ఞప్తిపై సోనూసూద్ సానుకూలంగా స్పందించారు. మంచి కార్యక్రమం చేపట్టి, తనకు తెలియచేస్తే తప్పకుండా వస్తానని సోనూసూద్ ప్రత్తిపాటికి తెలియచేశారు.

# ఫర్టిలైజర్ షాపులని తనిఖీ చేసిన అధికారులు






**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మే 31 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ మండల కేంద్రంలో పలు విత్తనాలు ఎరువుల దుకాణాలను వ్యవసాయ మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి లావణ్య, ఎస్సై జి. మహేష్ శనివారం తనిఖీ చేశారు. విత్తనాలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. విత్తనాలకు సంబంధించిన స్టాక్ బోర్డు ఏర్పాటు చేయాలని, రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేసి దుకాణాలు సిజ్ చేస్తామని హెచ్చరించారు రైతులకు నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే జైలు శిక్ష తప్పదని భీంగల్ ఎస్సై జి మహేష్ తెలిపారు. విక్రయాలకు సంబంధించిన బిల్లులు తప్పకుండా ఇవ్వాలని సూచించారు. అన్ని లైసెన్సులకు సంబంధించిన రిజిస్టర్లను విధిగా మెయింటెన్ చేయాలి తప్పనిసరిగా మండల వ్యవసాయ అధికారితో సంతకం చేయించాలని, ఎస్సై మహేష్ సూచించారు ఎట్టి పరిస్థితుల్లో లూస్ సీడ్ అమ్మరాదని తెలిపారు. ఎప్పటికప్పుడు వచ్చిన స్టాక్ రిజిస్టర్ లో ఎంట్రీ చేయాలని అన్ని లైసెన్సులను కనబడే విధంగా డిస్ప్లే చేయాలని సూచించారు. భీంగల్ మండల్ లో నకిలీ విత్తనాలు సరఫరా అవుతుందని తెలిస్తే షాప్ యజమాని పై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని ఒక ప్రకటనలో హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లావణ్య, ఎస్సై జి. మహేష్, ఫర్టిలైజర్డీ యజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దోమకొండ తహసిల్దార్ గా సుధాకర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 31 (అఖండ భూమి న్యూస్):** దోమకొండ తహసిల్దార్ గా జి సుధాకర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన తహసిల్దార్ సంజీవ్ పదవి విరమణ పొందడంతో ఆయన స్థానంలో నిర్మల్ జిల్లా మాస్లు మండలంలో తాసిల్దార్ గా పనిచేసిన ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి దోమకొండకు బదిలీపై వచ్చారు. ఈ కార్యక్రమంలో దోమకొండ మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే

# కఠిన చర్యలు, కేసులు నమోదు చేస్తాం

**-హెచ్చరించిన వ్యవసాయ శాఖ, పోలీసు అధికారులు**

**-ఫర్టిలైజర్ షాపుల్లో విస్తృత తనిఖీలు**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 31 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, రైతులు వర్షాకాలం ఖరీఫ్ లో వరి, మొక్కజొన్న, పత్తి, సోయాబీన్, కంది, ఇతర కూరగాయలు, పప్పు దినుసులు పండిస్తారు. ఫర్టిలైజర్ డీలర్లు నకిలీ విత్తనాలు అమ్మే అవకాశం ఉందని, ఫర్టిలైజర్ షాపులు తనిఖీ చేయాలని జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశించడంతో వ్యవసాయ అధికారి ఏవో హరికృష్ణ, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ శనివారం శ్రీ నారాయణ అండ్ బ్రదర్స్, ఆదిత్య సీడ్స్, బాలాజీ సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్, శ్రీనిధి ఏజెన్సీ అండ్ సీడ్స్, శ్రీ వెంకటేశ్వర సీడ్స్, భాస్కర ఏజెన్సీ, సుధా ఆగ్రో ఏజెన్సీ షాపుల్లో విస్తృత తనిఖీలు చేసి షాపుల్లో ఉన్న స్టాక్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, సీడ్స్, ఫర్టిలైజర్ను పరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన మందులు, విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. తరచుగా షాపుల్లో తనిఖీలు నిర్వహిస్తామని, రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కేసులు నమోదు చేసి, డీలర్ షిప్ ను రద్దు చేస్తామని హెచ్చరించి, రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఫర్టిలైజర్ షాపుల్లో విత్తనాలు, సీడ్స్ కొంటే రసీదును తప్పకుండా తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో విడి విత్తనాలు, నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన నకిలీ మందులు ఎవరైనా అమ్మితే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని వారు కోరారు.

## 6వ వారం జంబి హనుమాన్

# ఆలయ ఆవరణలో స్వచ్ఛ ఆర్మూర్

**-ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 31 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛ ఆర్మూర్ ప్రతి ఆదివారం ఒక గంట నినాదంతో చేపట్టిన కార్యక్రమం పట్టణంలోని జంబి హనుమాన్ ఆలయ ఆవరణలో జరుగుతుందని సంస్థ అధ్యక్షుడు సుంకే శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ, కాలనీ ప్రజలు, భక్తులు, పాదయా అభివృద్ధి కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఘనంగా సన్మానించిన బడా భీంగల్ కాంగ్రెస్ నాయకులు



**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మే 31 (అఖండ భూమి న్యూస్):** బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాల్కొండ మాజీ శాసనసభ్యుడు మాజీ ప్రభుత్వ విప్ అనిల్ వీరవల్లి తెలంగాణ రాష్ట్ర మైనింగ్ చైర్మన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇరవత్రి అనిల్ గారి కాంగ్రెస్ పార్టీలో చేసిన సేవలను గుర్తించి మరియు ఒక బాధ్యత %ూజజ% పొలిటికల్ అఫైర్ కమిటీ సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీ బాధ్యత అప్పజేయడం జరిగింది ఈ యొక్క విషయాన్ని తెలుసుకున్న అభిమానులు బడా భీంగల్ కి చెందిన రాగుల మోహన్ రాగుల లింబాద్రి లక్కం మల్లేష్ ఎం గణేష్ కుమ్మరి శేఖర్ జి సతీష్ ఏ శ్రీను తదితరులు కలిసి హైదరాబాద్ కి తన నివాసానికి వెళ్లి ఘనంగా సన్మానించడం జరిగింది రాగుల మోహన్ మాట్లాడుతూ అనిల్ ఈరవత్రి కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి ఎన్నో త్యాగాలు చేసి ఇవ్వాలా ఈ స్థాయికి వచ్చారని నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ కేంద్ర మరియు రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు

## మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య జన్మదిన సందర్బంగా అన్నదానా కార్యక్రమం



**బెల్లంపల్లి మే 31 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలియజేశారు.దుర్గం చిన్నయ్య బెల్లంపల్లి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ప్రజల అభ్యున్నతికోసం తన సంకల్పం ఇంకా జన హృదయాల్లో నిలిచి ఉంది కాబట్టే ప్రజలు ఇప్పటికీ ఆయనను తను చేసిన మంచి కార్యక్రమాలను గుర్తుపెట్టుకుని ఆయనను ఆశీర్వదిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్,మద్దల గోపి,కాంపల్లి రాజం,గద్దల ధర్మేందర్,ఖాన్ ఖానదాసరి సతీష్,ఖలీమ్,మచ్చ రాజేష్,కృష్ణ రాజ్, చంద్రశేఖర్,మహేందర్,వెంకటేష్, చరణ్,తదితరులు పాల్గొన్నారు...

## దొంగలు బాబు దొంగలు బడా

# భీంగల్ ని దోచుకున్న ఘరానా దొంగల



**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మే 31 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ మండల్ బడా భీంగల్ గ్రామంలో దొంగతనం జరిగిందని భీంగల్ జి మహేష్ తెలిపారు కేసు యొక్క వివరములు ఏమనగా ఫిర్యాదు కాళ్ల గడ్డ నర్సు %ఔ/శీ% ముత్తన్న %=/శీ% బడా భీంగల్ గ్రామం, భీంగల్ మండలం గారు తేది 30.05.2025 రోజున సాయంత్రం 6 గంటలకు తన ఇంటి కి తాళం వేసి, అతని కొడుకు ఇంట్లో పడుకున్నది. తేదీ 31.05.2025 నాడు మధ్య రాత్రి 01:30 గంటల సమయంలో ఫిర్యాదు నిద్ర లేచి చూడగా, ఎవరో గుర్తు తెలియని దొంగలు ఫిర్యాదు యొక్క ఇంటి తాళం పగలగొట్టి, ఇంట్లో గల 20 వేల రూపాయల నగదు దొంగిలించినారు. అదేరోజు బడా భీంగల్ గ్రామానికె చెందిన గున్నాల ఉమా %ఔ/శీ% సుధాకర్ గౌడ్, %=/శీ% బడా భీంగల్ గారి ఇంటి తాళాలను ఎవరో గుర్తు తెలియని దొంగలు పగలగొట్టి, 10 వేల రూపాయలను దొంగలించినారు. అని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది. అని భీంగల్ %ం అ% తెలిపారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలపడం జరిగింది

# పదవి కాలం ముగిసిన మోజు తీరని నాయకులు..?

**మాజీ లైన కారుపై ఉన్న స్టిక్కర్ మార్చరు..?**




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 31 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, వాహనాలపై ఎలాంటి స్టిక్కర్లు అంటించవద్దని నిబంధన ఉంది. నిబంధన ఉన్నా అధికారులు పట్టించుకోరు. పదవిలో ఉన్నప్పుడు కారుపై రాసుకున్న రేడియం స్టిక్కర్ను పదవీకాలం ముగియగానే స్టిక్కర్ను మార్చి వేయాలి. మాజీ లై పది నెలలైనా మార్చకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. మండల అధ్యక్షుడు (ఎంపీపీ) పదవి కాలం గత సంవత్సరం జూలై 24న. ఎంపీటీసీ పదవీకాలం జూలై 25న పూర్తయిన ఇప్పటికీ కార్లపై రేడియం స్టిక్కర్లను మార్చడం లేదు. పదవిపై ఉన్న మోజుతో మార్చడం లేదా, ఇప్పటికీ ఎంపీపీ, ఎంపీటీసీల లాగానే ఫీలవుతున్నారా. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం ఒక కారుపై నందిపేట్ ఎంపీపీ అని స్టిక్కర్ను పెట్టుకొని తిరగడం కనిపించింది. మళ్లీ ఎంపీపీ ఎన్నికలు వచ్చే వరకు ఇలాగే ఎంపీపీ అని బోర్డు పెట్టుకొని తిరిగిన ఆశ్చర్యపోనక్కర్లేదు.

# వర్షాకాలం మొదలైనందున ఆయా శాఖల అధికారులు అప్రమత్తం కావాలి

**జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**పిజిఆర్ఎస్ సమస్యలను మండల స్థాయిలో పరిష్కరించాలి**

**ఇళ్ల స్థలాలు లేని పేదల నుండి దరఖాస్తులు తీసుకోవాలి**

**ఇళ్ళ నిర్మాణాన్ని వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**



**కర్నూలు, మే 31 (అఖండ భూమి న్యూస్):** వర్షాకాలం మొదలైనందున ఇరిగేషన్, పంచాయతీ, గ్రామీణ నీటి సరఫరా,వైద్య ఆరోగ్య శాఖల అధికారులు అప్రమత్తం కావాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుండి స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, జిల్లా అధికారులతో కలెక్టర్ యోగాంధ్ర, హౌసింగ్, రెవిన్యూ, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం మొదలైనందున లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరద వచ్చే ఇబ్బంది ఉన్న ప్రాంతాలను పరిశీలించాలని, కెనాల్స్, చెరువు కట్టల వద్ద మరమ్మత్తులు ఏమైనా చేయాల్సి ఉంటే వాటిని చేపట్టాలని కలెక్టర్ జల వనరుల శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే మున్సిపాలిటీల్లో, గ్రామపంచాయతీల్లో డ్రైనేజ్ బ్లాక్ కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను ఈవో పీఆర్డీ లను ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరా అధికారులు వాటర్ పైప్ లైన్ లను చెక్ చేయాలని, ఓహెచ్ఎస్ఆర్ లను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు యాంటీ లార్వా, ఫాగింగ్ తదితర కార్యక్రమాలను చేపట్టి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వారం లోపు ఈ శాఖల అధికారులు ఇందుకు సంబంధించి న నివేదికను తనకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

**జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..**

యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనే వారిని రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. పెద్దకడబూరు మండలం రిజిస్ట్రేషన్ లో చాలా వెనుకబడి ఉందని, అలాగే దేవనకొండ, ఎమ్మిగనూరు, కోసిగి, బెళగల్ , మంత్రాలయం , కర్నూల్ రూరల్ మండలాలు కూడా రిజిస్ట్రేషన్ చేయడంలో పురోగతి తీసుకుని రావాలన్నారు.. కర్నూలు అర్బన్, గోనెగండ్ల మండలాలు రిజిస్ట్రేషన్ చేయడంలో ముందున్నాయన్నారు..అలాగే జూన్ 21 వ తేదీన యోగా దినోత్సవం నిర్వహించేందుకు అన్ని గ్రామాల్లో, మున్సిపాలిటీ లలో వేదికలు గుర్తించాలని, యోగా చేసేందుకు వీలుగా వసతుల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. వెన్యూ రిజిస్ట్రేషన్ లు కర్నూలు అర్బన్, ఆదోని అర్బన్ లో పెండింగ్ లో ఉన్నాయని, త్వరితగతిన తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.. ప్రతి వారం నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ లో 90 శాతం అర్జీలు రెవెన్యూ శాఖవే ఉంటున్నాయని కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్ ల దగ్గరకు సమస్యలు రావడం లేదని, అన్నీ కలెక్టరేట్ కే వస్తున్నాయని, మండల స్థాయిలో సమస్యలు పరిష్కరిస్తే కలెక్టరేట్ కు ఎందుకు వస్తారని కలెక్టర్ తహసీల్దార్లను ప్రశ్నించారు.. రెవెన్యూ శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలను 5 రకాలుగా విభజించుకోవాలని గతంలో కూడా చెప్పడం జరిగిందన్నారు.. సర్వే, అప్పీల్ పిటిషన్లు, కరెక్షన్, సివిల్ డిస్ప్యూట్, కోర్టు ఆర్డర్ ల వారీగా పిటిషన్లను విభజించుకుని ఒక స్పష్టతతో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్ డి ఓ లు, తహసీల్దార్లు సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పది రోజుల తర్వాత ఈ అంశం పైన డీటెయిల్ రివ్యూ చేస్తామని, అర్జీల పరిష్కారం ఏ విధంగా జరుగుతోంది అని పరిశీలించేందుకు ఆర్డీవోలతో పాటు డిప్యూటీ కలెక్టర్లను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లను కూడా నియమించడం జరిగిందన్నారు.. హౌసింగ్ ఫర్ ఆల్ కి కార్యక్రమంలో భాగంగా ఇళ్ల స్థలాలు లేని పేదల నుండి దరఖాస్తులు తీసుకోవాలని , చెప్పినప్పటికీ ఈ అంశంలో పురోగతి లేదన్నారు.. జిల్లా అంతటా ఇంటి పట్టాల కొరకు కేవలం 4 వేల మంది మాత్రమే దరఖాస్తు చేసుకోవడం ఏంటని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. హాలహర్వి లో 2, కృష్ణగిరి లో 3, తుగ్గలి 6, గూడూరు అర్బన్ 0 దరఖాస్తులు రావడం ఏంటి అని కలెక్టర్ సంబంధిత తహసీల్దార్, గూడూరు మున్సిపల్ కమిషనర్లను ప్రశ్నించారు. పత్తికొండ డివిజన్ లో 457 దరఖాస్తులు మాత్రమే వచ్చాయని, విఆర్ఓ లు ఇంటి ఇంటికి వెళ్ళి వెరిఫై చేసి, ఇళ్ళ స్థలాలు లేని పేదలచే దరఖాస్తు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రెగ్యులరైజేషన్ కింద వచ్చిన 330 దరఖాస్తులను వెరిఫై చేసి త్వరితగతిన డిస్పోస్ చేయాలని ఆర్డీవో లను ఆదేశించారు. ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. జూన్ 10వ తేదీ లోపు రోజుకు 250 ఇళ్లను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆర్ సి, ఆర్ ఎల్ స్థాయిలో ఉన్న ఇళ్లను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. గత వారం రోజులుగా పురోగతి చూపని మండలాల అధికారులను ఇక్కడికి పిలిపించాలని కలెక్టర్ హౌసింగ్ పీడీని ఆదేశించారు.. అలాగే జూన్ 5 వ తేదీ లోపు పెండింగ్ లో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను కూడా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.. పీఎం కిసాన్ వెరిఫికేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ లను ఆదేశించారు..... సీసీఆర్సీ కార్డులకు 25 వేల లక్ష్యాల్ని కేటాయిస్తే 1125 మాత్రమే చేశారని, త్వరితగతిన కేటాయించిన లక్ష్యాల్ని సాధించాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు.. పాజిటివ్ పర్సెప్షన్ కి సంబంధించి పెన్షన్, ఫర్టిలైజర్, జీఎస్డబ్ల్యూఎస్ సర్వీసులు, హౌసింగ్, ఉపాధి హామీ పనులు, విద్యుత్, రేషన్, తదితర 16 అంశాల మీద రాష్ట్ర ప్రభుత్వం ఐవిఆర్ఎస్, క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రజల నుండి తీసుకుంటున్న ఫీడ్ బ్యాక్ కి సంబంధించిన నివేదికలను సచివాలయం వారీగా పంపించడం జరుగుతుందని సంబంధిత ఆర్డీఓ, తహసిల్దార్ , ఎంపిడిఓ లు తనిఖీ చేసి ప్రతి నెల నివేదికలు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. పిఎం సూర్యఘర్ కు సంబంధించి 80 వేల రిజిస్ట్రేషన్ లు చేయడం జరిగిందని, వారితో మాట్లాడి, రుణాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ , హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు సులభంగా రుణాలు మంజూరు చేయాలి

**స్వయం సహాయక సంఘాలు బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకోవాలి...**

**జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య...**





**కర్నూలు టౌన్ మే 31 (అఖండ భూమి న్యూస్):** కౌలు రైతులకు సులభంగా రుణాలు మంజూరు చేయాలని , స్వయం సహాయక సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ బి.నవ్య పేర్కొన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో 6వ జిల్లా కోపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని 43 ప్రాథమిక సహకార సంఘాలు (ప్రాథమిక అగ్రికల్చర్ క్రెడిట్ కమిటీలు) కంప్యూటర్జేషన్ చేయడం జరిగిందని , డిస్టిక్ కోపరేటివ్ బ్యాంక్ లు కూడా ఇతర జాతీయ కమర్షియల్ బ్యాంకుల లాగా లావాదేవీలు , నియమాలు పాటిస్తూ ఆన్ లైన్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నందువలన కొన్ని సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల ను డిస్ట్రిక్ట్ కోపరేటివ్ బ్యాంకుల కు ట్రాన్స్ఫర్ చేసే చర్యలు మరియు క్రొత్తగా ఖాతాలు తెరిచే చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సిసిఆర్ కార్డ్స్ కలిగిన కౌలు రైతులకు సహకార బ్యాంకులు రుణాలు ఇవ్వాలని ఆదేశించారు. పొలం యజమాని పంట రుణాలు తీసుకుని ఉన్నట్లయితే అతని అకౌంట్ ను హోల్డ్ లో పెట్టి అతనికి మళ్లీ పంట రుణం ఇవ్వకుండా చూడాలని, సీసీఆర్ కార్డు కలిగిన కౌలు రైతుకు రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు.నిర్ణీత సమయం తర్వాత కౌలు రైతు సిసిఆర్ కార్డు ను రెన్యువల్ కూడా చేయవలసిందిగా ఆదేశించారు ప్రపంచంలో అత్యధిక ధాన్యపు నిలువలు చేయ తలపెట్టిన ప్రణాళికలో భాగంగా జిల్లా లో 10 మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్ (ఎం పీ ఎఫ్ సి) గోడౌన్ ల నిర్మాణాల నిమిత్తం ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ గొడౌన్ ల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం అగ్రి ఇన్ఫ్రా ఫండ్ ద్వారా రుణాలు (4 శాతం వడ్డీ తో) మంజూరు చేస్తుందని ఆ రుణాల కు 33 శాతం సబ్సిడీ కూడా ఉంటుందని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలలోని స్వయం సహాయక బృందాలకు సహకార సంఘ బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. మూడు లక్షల రూపాయలు రుణానికి 7 శాతం వడ్డీ 5 లక్షలకు 8 శాతం వడ్డీ అంతకంటే ఎక్కువ మొత్తానికి 9 శాతం వడ్డీ ఉంటుందని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని స్వయం సహాయక సంఘాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని కోరారు. ఈ కమిటీలోకి పిడి డ్వామా మరియు పిడి మెప్మా లను డిసి డిసి లోకి సభ్యులుగా తీసుకోవడం జరిగిందని తెలిపారు. వీరి సభ్యులకు కోపరేటివ్ బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయటం జరుగుతుందని తెలిపారు. కోపరేటివ్ సొసైటీ ల నిర్మాణానికి రెవెన్యూ శాఖ స్థలం కేటాయించినప్పుడు జిల్లా పరిషత్ సీఈవో మరియు పిడి డ్వామా ల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించే చర్యలు తీసుకోవాల్సిందిగా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఇందులో భాగంగా మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్ల కు అప్రోచ్ రోడ్లను ఎన్ఆర్ఈజీఎస్ ఫండ్స్ ద్వారా డ్వామా విభాగం ఏర్పాటు చేసే కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కర్నూలు జిల్లా మిల్క్ ఫెడరేషన్ సంఘాన్ని 15 రోజుల లోగా స్థాపించవలసినది గా ఇంచార్జ్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశానికి డి సి ఓ రామాంజనేయులు , డ్వామా పిడి వెంకటరమణయ్య , జిల్లా కోపరేటివ్ బ్యాంక్ జనరల్ మేనేజర్ మరియు సీఈవో రామాంజనేయులు, అగ్రికల్చర్ జెడి వరలక్ష్మి , పిడి మెప్మా నాగ శివలీల, డిఎం సివిల్ సప్లై నాగ సుధా , మత్స్యశాఖ , మార్కెటింగ్, ఉద్యాన శాఖ , జిల్లా పరిషత్ ఏవో అధికారులు మరియు మొదలగు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు నేల ఆరోగ్య సంరక్షణ, సుస్థిర పత్తి ఉత్పత్తి పద్ధతులపై అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు రూరల్ మే 31 (అఖండ భూమి న్యూస్):** రైతులకు నేల ఆరోగ్య సంరక్షణ, సుస్థిర పత్తి ఉత్పత్తి పద్ధతులపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నేల ఆరోగ్య సంరక్షణ, పత్తిలో పంట రక్షణ యాజమాన్యం బుక్ లెట్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో అత్యధికంగా సాగు చేపడుతున్న పత్తి పంట సాగు లో సుస్థిరమైన పద్ధతులు ప్రవేశపెట్టడానికి మారి స్వచ్ఛంద సేవా సంస్థ, జిల్లా వ్యవసాయ శాఖ తో కలిసి ఒక వినూత్నమైన "%దీవ్వతీ జశీశీఅ్రాతీశీయవష్%" కార్యక్రమం కోడుమూరు, దేవనకొండ మండలాల్లో అమలు చేస్తున్నారన్నారు.. దాదాపుగా 8 వేల 75 మంది రైతులతో ఈ కార్యక్రమం అమలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా రైతులకు సుస్థిర పత్తి ఉత్పత్తి పద్ధతులపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. నేల ఆరోగ్య సంరక్షణ, పత్తి సాగులో నేల ఆరోగ్య నిర్వహణ వాతావరణ మార్పులను తట్టుకునే ప్రకృతి అనుకూల వ్యవసాయ పద్ధతులు, పత్తి సాగులో ఉత్తమ సస్యరక్షణ పద్ధతులు, బెటర్ కాటన్ సూత్రాలు, ప్రమాణాలు, సూచికలు, పత్తి పింజ నాణ్యత కాపాడుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై బుక్ లెట్స్ ప్రచురించి అవగాహన కల్పించడం జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు.. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి పి.యల్.వరలక్ష్మి, మారి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.మురళి తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 02 వ తేదీ ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం

**అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు**

**జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా.**




**కర్నూలు ప్రతినిధి మే 31 (అఖండ భూమి న్యూస్):** జూన్ 02 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు**

అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు %Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559